


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 11-11-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 58 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### జీఎస్‌టీ రేట్ కట్.. పలు నిత్యావసరాలపై

# జీఎస్టీ తగ్గింపు

**వ్యాపారులు, తయారీదారులు, వినియోగదారులకు అనుకూలంగా అనేక కీలక నిర్ణయాలు**

**చౌకగా 173 వస్తువులు .. కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ**

గౌహతి: కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ అధ్యక్షతన వివిధ రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల ఆర్థిక మంత్రులతో అసోంలో జరిగిన జీఎస్‌టీ 23వ కౌన్సిల్ సమావేశంలో జీఎస్‌టీ రేట్ల స్లాబ్‌పై కీలక నిర్ణయం తీసుకుంది. గౌహతిలో శుక్రవారం జరిగిన మండలి సమావేశంలో నిత్యావసరమైన పలు వస్తువులపై జీఎస్‌టీని తగ్గించింది. ఇప్పటి వరకు 227 వస్తువులపై 28శాతం పన్ను రేటు వుండగా ప్రస్తుతం కేవలం 50 వస్తువులపై మాత్రమే 28శాతం పన్ను నిర్ణయించినట్టు బిహార్ ఆర్థికమంత్రి సుశీల్ మోడీ ప్రకటించారు. పొగాకు, లగ్జరీ వస్తువలపై మాత్రమే అధిక రేట్లను నిర్ణయించామని చెప్పారు.

చూయింగ్ గమ్స్, చాకోలెట్స్, ఆఫ్టర్ షేవ్, వాషింగ్ పౌడర్ తదితర వస్తువులపై జీఎస్‌టీని 18 శాతంగా నిర్ణయించింది. టెక్నాలజీ

తరువాయి 2లో




### విజయవంతంగా ముగిసిన

## 3వ ప్రపంచ విపత్తుల సదస్సు

**60 దేశాల నుండి 1100 ప్రతినిధులు హాజరు**

**విపత్తుల నిర్వహణపై 200 తీర్మానాలు**

**ముంబాయిలో 2019లో 4వ సదస్సుకు నిర్ణయం**



విశాఖపట్నంః ఈ నెల 6 నుండి 10వ తేదీ వరకు గీతం యూనివర్శిటీలో నిర్వహించిన 3వ ప్రపంచ విపత్తుల సదస్సు ఘనంగా

తరువాయి 2లో

## ఏపీఈపీడీసీఎల్ వినియోగదారులకు 24 గంటలూ నిరంతర విద్యుత్

**రైతులకు 7 గంటలు చొప్పున విద్యుత్ సరఫరా**

**బిల్లులు సక్రమంగా చెల్లించనియెడల విద్యుత్ నిలిపివేయండి**

**ఏపీఈపీడీసీఎల్ సీఎండీ హెచ్‌వై దొర**



విశాఖపట్నంః నగరంలో ఏపీఈపీడీసీఓల్ వినియోగదారులకు వారం రోజులూ నిరంతర విద్యుత్ సరఫరా, మరియు రైతులకు 7 గంటల పాటు 3 ఫేజ్ సప్లయ్ నిరంతరాయంగా విద్యుత్‌ను అందించను న్నట్లు ఏపీఈపీడీసీఎల్ సీఎండీ హెచ్‌వై దొర పేర్కొన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దొర మాట్లాడుతూ ప్రజలకు ఇక ముందు నిరంతర విద్యుత్ సరఫరా చేయాల్సిందిగా ఆదేశించారు. ప్రతి సర్వీసునకు తప్పనిసరిగా మీటరింగ్, బిల్లింగ్, కలక్షన్ చేయవలసిందిగా ఆదేశించారు. కొత్త సర్వీసులను దరఖాస్తు చేసుకున్న తరువాత నిర్ణీత సమయంలో ఉండి పూర్తి చేయవలసిందిగా

తరువాయి 2లో

## సీబీఐ కోర్టుకు జగన్ హాజరు

- ప్రజాసంకల్పయాత్రకు విరామం
- ప్రతిపక్షం లేకుండానే ఉభయ సభల కొనసాగింపు



హైదరాబాద్: అక్రమాస్తుల కేసు విచారణలో భాగంగా వైకాపా అధినేత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి శుక్రవారం సీబీఐ కోర్టుకు హాజరయ్యారు. జగన్‌తో పాటు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఇండియా సిమెంట్స్ అధినేత శ్రీనివాసన్ విచారణకు హాజరయ్యారు.

తరువాయి 2లో

## పాత ధాన్యం మిల్లులో గుర్తు తెలియని అస్థి పంజరం?



పెందుర్తిః ఒక నాడు అది పాత ధాన్యం మిల్లు ... ఇప్పుడు ఆ మిల్లు స్క్రేప్ దుకాణం. అందులో పురుషుని అస్థి పంజరం ఉన్నట్టు స్క్రేప్ దుకాణం యాజమాని పోలీసులకు సమాచారం అందించారు. దీనితో పోలీసులు ఉలిక్కిపడి విచారణ మొదలు పెట్టారు. ఈ సంఘటన విశాఖపట్నం జిల్లా పెందుర్తి రైల్వే బ్రిడ్జి సమీపంలో శుక్రవారం వెలుగు చూసింది. పెందుర్తి రైల్వే ఫ్లై ఓవర్ ప్రాంతానికి చెందిన దోగ్గ సత్యనారాయణకు చెందిన స్థలంలో కొన్నాళ్ల పాటు రైసు మిల్లు ఉండేది. ఆ తరువాత ఈ స్థలంలో రైసు మిల్లుకు బదులు ... స్క్రేప్ దకాణం ఉండేది. రేండేళ్ల క్రితం ఈ స్క్రేప్ దుఖణం యాజమాని శశిభూషణ రావు ఈ షాపును వదిలి పెట్టి విదేశాలకు ఉద్యోగం నిమిత్తం వెళ్లి పోయాడు. ఆ తరువాత సూమారు నెల రోజుల క్రితం విజయవాడ ప్రాంతానికి చెందిన సారిపల్లి ప్రసాద్ అనే యువకుడు ఈ స్క్రేప్ దుకాణం అద్దెకు తీసుకున్నారు. ఈ దుకాణం మరింత

తరువాయి 2లో





## నన్ను బలిపశువును చేశారు..

**బస్సు కండక్టర్ అశోక్ కుమార్ ఆవేదన**

దిల్లీ: ప్రద్యుమన్ హత్య కేసులో నన్ను బలిపశువును చేశారు. హత్య చేసినట్లు ఒప్పుకోమని హరియాణా పోలీసులు నన్ను వేధించారు అని అరెస్టయిన బస్సు కండక్టర్ అశోక్ కుమార్ ఆవేదన

తరువాయి 2లో

## ఇక రజనీకాంత్ బర్త్‌డే 'పార్టీ'?

**డిసెంబర్ 12 వెల్లడి**



చెన్నై: మొన్నటి వరకు విలక్షణ నటుడు కమల్ హాసన్ తన పుట్టినరోజు నాడు పార్టీ వివరాలు ప్రకటిస్తారని వార్తలు వెలువడ్డాయి. కానీ, ఇంకా గ్రౌండ్ వర్క్ జరుగుతోందని పది నెలల్లో పార్టీ వివరాలు ప్రకటిస్తానని కమల్ వెల్లడించారు. మరో పక్క రజనీకాంత్

తరువాయి 2లో

### టేకిట్ ఈజీ



ఇక్కణ్ణుంచి నువ్వు డ్రైవ్ చెయ్ డార్లింగ్... ముందు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్నారు పోలీసులు !!

## ఎన్ని కష్టాలొచ్చినా పోలవరం కట్టి తీరుతాం

**10 రోజుల పాటు సమావేశాలు .. 16, 17 తేదీల్లో సభకు సెలవు**

అమరావతి : అమరావతి: భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని నదుల అనుసంధానాన్ని పూర్తి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు అసెంబ్లీకి వివరించారు. వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ పట్టిసీమను పూర్తిచేశామని, ఎన్నికష్టాలు ఎదురైనా పోలవరాన్ని నిర్మించి తీరుతామని చెప్పారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఆయన నదుల అనుసంధానంపైనా, ప్రాజెక్టుల గురించి సుదీర్ఘంగా ప్రసంగించారు. నదుల అను సంధానం, పట్టిసీమపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎక్కువగా వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నారని, నదుల అనుసంధానం పూర్తైతే నీటి సమస్య అనేదే ఉండదని చెప్పారు. గోదావరిలో 2,650 టీఎంసీలు నీరు ఏటా సముద్రంలోకి పోతున్నాయని, ఆ నీరు వృథా కాకుండా ఎక్కడికక్కడ ప్రాజెక్టులు నిర్మించాల్సిన అవసరం ఉందని చెప్పారు. పట్టిసీమను ప్రారంభిస్తానని తాను

తరువాయి 2లో





## దళాయిపాలెంలో ఇంటిఇంటికి తెలుగుదేశం

పరవాడ: పరవాడ మండలం దళాయిపాలెం గ్రామంలో శుక్రవారము ఇంటిఇంటికి తెలుగుదేశము కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరము ఇంటిఇంటికి వెళ్ళి రాష్ట్ర పభుత్వము ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్నిప్రజలకు అందుతున్న యోలేవో అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు గొర్లి గోపాలకృష్ణ మరియు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నేడు రాజమండ్రిలో జరుగు
## దళితుల చైతన్య సదస్సును జయప్రదం చేయండి

ఆలమూరు : దళితులపై నిరంతరం జరుగుతున్న దాడులపై ఈనెల 11వ తారీఖున రాజమహేంద్రవరంలో ఆనంద్‌రీజెన్సీలో ఏర్పాటు చేసిన చైతన్య సదస్సును, అలాగే ఈనెల 12వ తేదీన కాపు రిజర్వేషన్ పోరాట నాయకుడు ముద్రగడ పద్మనాభం కిర్లంపూడిలో ఏర్పాటు చేసిన డా॥ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి మండలం నుండి అధిక సంఖ్యలో దళితులు పాల్గొని జయప్రదం చేయాలని ఆలమూరు మండల మాల మహానాడు అధ్యక్షుడు డెక్కపాటి గోవిందరాజు, కార్యదర్శి దడాల చంద్రరావు, నాతి లక్ష్మణరావు, అనుగుల సుదర్శనరావు, జల్లి వెంకట్రావులు పిలుపునిచ్చారు.

### గ్రామాల్లో
## ఉపాధి హామీ గ్రామసభలు

మాకవరపాలెం ; మాకవరపాలెం మండలంలోని 25గ్రామ పంచాయితీల్లో శుక్రవారం నుంచి మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామ సభలను నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా రెండు టీమ్‌లుగా నిర్వహించే ఈ కార్యక్రమానికి ఏపీఓ, ఈసీలు బృందానికి నేతృత్వం వహిస్తున్నారు. శుక్రవారం మండలంలోని శెట్టిపాలెం, బయ్యవరం గ్రామాల్లో సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఓ మాట్లాడుతూ డిశంబర్ 17వతేదీ వరకూ ఈ గ్రామ సభలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీలో పనిచేస్తున్న వేతన దారులకు 100 రోజుల పరిదినాలు కల్పించుటకు అవసరమైన పనులను గుర్తించడం జరుగుతుందన్నారు. వాటర్ షెడ్ కాన్సెప్ట్ ద్వారా భూగర్భ జలాల పెంచే పనులైన కందకాలు, ఊట కుం టలు, కొండ దిగువ కందకాలు, ఫారం ఫాండ్‌లుచ చెక్‌డ్యామ్‌ల పూడిక తీతలు, పండ్ల తోటల పెంపకం, సరిహద్దు కందకాలు వంటి పనులను గుర్తించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## చెక్కులు పంపిణీ



చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం

నర్సీపట్నం : పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా గబ్బాడ గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి చివరి పేమెంట్లు పంపిణీ చేశారు. దీనిలో భాగంగా వెలుగు ఆధ్వర్యంలో గ్రామైఖ్య సంఘాల ద్వారా గ్రామంలో నిర్మించుకున్న వారికి 9వేలు, 6వేల చొప్పున ఎంపిపి సుకల రమణమ్మ చెక్కులు పంపిణీ చేశారు. ఇంకా ఎవరైనా మరుగుదొడ్లు నిర్మించుకోకపోతే ప్రభుత్వం నుంచి వచ్చే పింఛన్, రేషన్, విద్యుత్ నిలుపుదల చేసి మరుగుదొడ్లు కట్టించేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈర్లె రాజేశ్వరి, ఎంపిడిఒ జయమాధవి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పుష్ప, ఆర్‌డబ్ల్యూఎస్ జేఇ మల్లేశ్వరి, ఈఓపిఆర్‌డి ప్రేమలీలా, వ్యవసాయ శాఖ ఏవో ఝాన్సీ, ఐకెపి ఏపిఎం సత్తిబాబు, హౌసింగ్ ఎఇ జికెఎస్.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### కరికాల కనకరాజుని కోనేటి రవికుమార్ కొట్టడాన్ని
### జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు ఖండన

విశాఖపట్నం : 72వ వార్డులో కోనేరుగట్టు రోడ్‌లో పారిశుధ్యపని చేస్తున్న కరికాల కనకరాజుని అదే వార్డు స్థానికుడైనా కోనేటి రవికుమార్ కొట్టడాన్ని జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు తీవ్రంగా ఖండిస్తున్నది. 72వ వార్డులో కనక రాజు పారిశుధ్య పని రోడ్డు స్వీపింగ్ చేస్తుండగా కోనేటి రవికుమార్ వక్తి గాయపర్చడంతో జివిఎంసి అధికారులకు తెలియపర్చి, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.సుబ్బారావు, టి.నూకరాజు తీవ్రంగా ఖండిచారు. దీనిపై జివిఎంసి కమీషనర్ వెంటనే చర్యతీసుకోవాలని కోరుతున్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం
## స్నాన ఘట్టాలు ఏర్పాటు చేసిన కుమార్లు



ఆలమూరు :- మండల పరిధిలోని చింతలూరు గ్రామంలో కీ॥శే॥ శ్రీమతి శ్రీ గెద్దాడ రామకృష్ణ, రామలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమార్లు జి.ఆర్.రవీంద్రనాథ్, జి.చంద్రశేఖర్, ప్రస్తుత గ్రామ సర్పంచ్ జి.వెంకటనారాయణమూర్తిలు రూ.50వేలు వెచ్చించి స్నానఘట్టాలు ఏర్పాటు చేసారు. పలు కార్యక్రమాలు సందర్భంగా ప్రజలు స్నానమాచరించడానికి ఎస్.సి.పేటలో-1, సూర్యారావు పేటలో-1, సుబ్రహ్మణ్యస్వామి రైసుమిల్లు సమీపంలో-1 చొప్పున మూడు స్నానఘట్టాలను నిర్మించారు. వీటిని శుక్రవారం సర్పంచ్ గెద్దాడ వెంకటనారాయణమూర్తి ప్రారంభోత్సవం చేసారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజు, కార్యదర్శి పి.సత్తిబాబు, వార్డుమెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మూలస్థానంలో నేడు ఎమ్మెల్యే చిర్ల "పల్లె నిద్ర"

ఆలమూరు : మండల పరిధి మూలస్థాన అగ్రహారంలో శనివారం రాత్రి కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైయస్ఆర్‌సిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన మూలస్థానంలో జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యలుపై అసెంబ్లీలో ప్రతిపక్ష వైయస్సార్‌సిపి ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా చంద్రబాబు నిరంకుశంగా వ్యవహరిస్తున్నందున దీనిపై నియోజకవర్గంలోని ప్రజలను చైతన్య పరిచేందుకు, ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ముందుగా ఆలమూరు మండలంలో మూలస్థానం గ్రామం నుండి ఈ పల్లెనిద్ర కార్యక్రమం చేపడుతున్నారని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమాన్ని వైయస్సార్‌సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రి నాగిరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటసుబ్రహ్మణ్యం, పామర్తి శ్రీనివాసు, రేలంగి సత్యనారాయణ, తోట సతీష్, యర్రంశెట్టి జానకిరామయ్య, జోళ్ల అర్జునుడు పాల్గొన్నారు.

## న్యాయం సామాన్యునిహక్కు
### ఆర్‌టిసి కాంప్లెక్స్ ఆవరణలో విస్తృత ప్రచారం
### ప్రజలతో మమేకమైన న్యాయమూర్తి...న్యాయవాదులు

కాకినాడ : భారత రాజ్యాంగరీత్య న్యాయసేవలు పొందడం ప్రతీ సామాన్యునికీ హక్కు ఉందని కాకినాడ ప్రాతీఇన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బిహెచ్‌వి లక్ష్మీ కుమారి పేర్కొన్నారు. న్యాయసేవా వారోత్సవాలలో భాగంగా కాకినాడ ఆర్‌టీసి కాంప్లెక్స్‌లో విస్తృత ప్రచారాన్ని న్యాయమూర్తి, న్యాయవాదులు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి లక్ష్మీ కుమారి మాట్లాడుతూ కోర్టుల్లో వ్యాజ్యాలతో సమయం, ధనం వృధా కాకుండా రాజీమార్గాన్ని ఎంచు కోవాలన్నారు. అందుకు న్యామూర్తులు ,న్యాయవాదులు లోక్ అధాలత్ ద్వారా మండల లీగల్ సర్వీసెస్ అధారటీ ద్వారా సహకరిస్తారన్నారు. న్యాయంకోసం ప్రయత్నించే సామాన్యుడు తన శక్తికి మించి వ్యయ భారం తో చితికిపోతున్నాడన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పేదలకు, మహిళలకు అణగారిన వర్గాలవారికి న్యాయ సహాయం లభిస్తుందన్నారు. ఆర్‌టిసి డిపో మేనేజరు భాస్కరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం చట్టం, న్యాయం పట్ల అవగాహన కలిగించేందుకు పోస్టర్లు, స్టిక్కర్లు బస్సులకు అంటించారు.ఈ కార్యక్రమంలో న్యావాదులు సునీల్, ఎస్‌కెరెడ్డి , యేసుబాబు, చాందినీ, శ్రీదేవి, ముఖేష్, పిబి.శ్రీనివాస్, కుటుంబరావు, జుడీషియల్ సూపరిం టెండెంట్ ఎఎఆర్.పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సహస్ర దీపాలంకరణ

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సహస్ర దీపాలరంకరణ మహోత్సం నేడు డోనర్ మట్టే ప్రసాద్ సుమారు రూ. 15 లక్షల వ్యయంతో దేవస్థానం తూర్పు రాజగోపురం వద్ద నుతనముగా ఏర్పాటు చేసిన మందిరం నందు ప్రతీరోజు సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు ఈ దీపాలరంకరణ సేవ జరుగుతుంది. ఈ కార్యక్రమం నేటి నుండి ప్రారంబోత్సవానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంనకు మొత్తం అన్ని ఏర్పాట్లు దాత మట్టె.ప్రసాద్ ప్రస్తుతం దేవస్థానం పాలక మండలి సభ్యులుగా కొనసాగుచున్నారు. ఈ దీపాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు 200 రూపాయలు టిక్కెట్ పొంది ఈ సేవలో పాల్గొనవలసి ఉంది. ఈ సేవలో పాల్గొనే భక్తులకు దేవస్థానం వారు సేవ అనంతరం స్వామివారి యంత్రాలయ ఉచిత దర్శనము ఏర్పాటుతో పాటు స్వామివారి 125 గ్రాముల ప్రసాదము ఉచితంగా ఇచ్చుటకు ఏర్పాట్లు చేసారు. రాష్ట్ర దేవాలయంలో తిరుపతి తరువాత అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహణకు దేవస్థానం అధికారులు చర్యలు తీసుకొన్నారు. నేడు సాయంకాలము 6 గంటలకు అధిక సంఖ్యలో ఈ సహస్ర దీపాలంకరణ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొని భక్తులు తిలకించి తరించవలసినదిగా కార్యనిర్వహణాధికారి ఈరంకి జగన్నాధరావు తెలియజేసారు. ఈ సమావేశంలో దేవస్థానం ఏఈవోలు యమ్ కె టి యన్ వి ప్రసాద్, తులా.రాముడు, వై యస్ ఆర్ ముర్తి,సి హెచ్ రాంమోన్ రావు,నటరాజారావు పర్యవేక్షణ అధికారి బి.సత్యశ్రీనివాస్ మరియు వైదిక కమిటి సభ్యులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## జీఎస్‌టీ రేట్ కట్.. పలు నిత్యావసరాలపై జీఎస్టీ తగ్గింపు

సంబంధిత అంశంపై వడ్డీరేటును నిర్ణయించేందుకు ఐదుగురు సభ్యుల మంత్రుల బృందానికి నేతృత్వం వహిస్తున్న మోడీ అత్యధిక పన్నుల స్లాబ్ 28శాతం కేటగిరీలో 173 వస్తువుల ధరలను తగ్గించేందుకు కౌన్సిల్ అంగీకరించినట్టు తెలిపారు. నాన్ ఎసీ రెస్టారెంట్లపై 18శాతం నుంచి జీఎస్‌టీ పన్నులను 12శాతానికి తగ్గించింది.

వ్యాపారులు, తయారీదారులు వినియోగదారులకు అనుకూలంగా అనేక కీలక నిర్ణయాలు తీసుకోనున్నామని అసోం ఆర్థిక మంత్రి హిమంత బిస్వా శర్మ తెలిపారు. ఇప్పటికే దాదాపు 200 వస్తువులపై పన్ను రేటును 28 శాతం నుంచి 18శాతానికి తగ్గించే నిర్ణయం తీసుకున్నామన్నారు.

## సీబీఐ కోర్టుకు జగన్ హాజరు

కడప జిల్లా ఎర్రగుంట్లకు చేరిన ప్రతిపక్ష నేత జగన్ ప్రజాసంకల్ప యాత్రకు శుక్రవారం విరామం ప్రకటించారు. సీబీఐ కోర్టుకు హాజరుకావాల్సి ఉండటంతో యాత్రకు విరామం ప్రకటించినట్లు వైకాపా శ్రేణులు తెలిపాయి. శాసనసభ సమావేశాలను వైకాపా బహిష్కరించడంతో ప్రతిపక్షం లేకుండానే ఉభయ సభ సమావేశాలు కొనసాగుతోన్న సంగతి తెలిసిందే.

## ఇక రజనీకాంత్ బర్త్‌డే 'పార్టీ'?

కూడా రాజకీయాల్లోకి వచ్చే అవకాశముందంటూ తమిళనాట వూహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఇప్పుడు రజనీకాంత్ తన పుట్టినరోజున పార్టీ వివరాలు వెల్లడించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. డిసెంబర్ 12న రజనీ బర్త్‌డే. ఆయన ఇతర పార్టీలతో చేతులు కలపరని సొంతంగా పార్టీ పెట్టబోతున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం.

## ఏపీ శాసనసభ సమావేశాలు ప్రారంభం

చెబితే కొంతమంది హేళన చేశారని, ఏడాదిలోపు పూర్తిచేస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాల్ చేసిన వారూ ఉన్నారని చంద్రబాబు అన్నారు. పట్టిసీమ పూర్తిచేయాలన్న సంకల్పంతో తాను ముందుకెళ్లి పూర్తిచేశానని చెప్పారు. ఈ లోగా కొందరు కోర్టులకు వెళ్లి ప్రాజెక్టు నిలిపివేయాలని కుట్రలు పన్నారని విమర్శించారు.

పట్టిసీమ వల్ల మొదటిసారి 4.21 టీఎంసీల నీటిని తీసుకొచ్చి రూ.2,500 కోట్లు విలువైన పంటను కాపాడినట్లు వివరించారు. మొత్తంగా రూ.14వేల కోట్లు ఒక్క వరి ధాన్యంలోనే రైతులకు ఆదాయం వచ్చిందని చెప్పారు. పోలవరం రాష్ట్రానికి జీవనాడి అని, ఎన్నికష్టాలు వచ్చినా పూర్తిచేసి తీరుతానని అన్నారు. రాజధాని మొదలుకుని అన్ని పనులకూ ప్రజలు తన వెంట ఉన్నందుకు వారికి ధన్యావాదాలు తెలిపారు. అనంతరం సభను సోమవారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ కోడెల శివప్రసాదరావు ప్రకటించారు.

శాసనసభ సమావేశాలులో సభాపతి కోడెల శివప్రసాద్‌రావు ప్రశ్నోత్తరాల కార్యక్రమం చేపట్టారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి దేవినేని ఉమ సమాధానమిచ్చారు. చిట్టచివరి భూములకు నీరు అందించడమే లక్ష్యంగా పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. పట్టిసీమ నుంచి ప్రకాశం బ్యారేజీకి 83 టీఎంసీలు రావడం జరిగిందని తెలిపారు. కృష్ణా డెల్టా రైతులకు ఇబ్బంది తేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సముద్రంలో వృథాగా పోతున్న గోదావరి జలాలను మళ్లిస్తున్నామని పేర్కొన్నారు

**పట్టిసీమ ప్రతిపాదన చేసిన సీఎంకు ధన్యవాదాలు**

ఏపీ శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో భాగంగా పట్టిసీమ ప్రాజెక్టుపై పలువురు సభ్యులు శాసనసభలో మాట్లాడారు. పట్టిసీమ ప్రతిపాదన చేసిన సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టుపై ప్రతిపక్షాలు విమర్శలు చేశాయని.. ఈ ప్రాజెక్టే లేకపోతే 13 లక్షల ఎకరాలకు సాగునీరు అందేదా? అని విష్ణుకుమార్‌రాజు అన్నారు. పట్టిసీమ అంశం ప్రశ్న, జవాబుతో సరిపెట్టేది కాదని పేర్కొన్నారు. పట్టిసీమ ప్రయోజనాలు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించినప్పుడు ప్రతిపక్షం విచిత్ర వాదన చేసిందన్నారు. ప్రతిపక్షం చేసిన విమర్శలను వారి విజ్ఞతకే వదిలివేశామన్నారు. వైకాపా సమావేశాలను బహిష్కరించడంతో ప్రతిపక్షం లేకుండానే ఉభయ సభ సమావేశాలు కొనసాగుతున్నాయి.

## నన్ను బలిపశువును చేశారు..

వ్యక్తం చేశాడు. హరియాణా పోలీసులు, పాఠశాల యాజమాన్యంపై ఈ మేరకు అతడు కేసు పెట్టాడు. దీనిపై అశోక్ కుమార్‌తరపు న్యాయవాది మోహిత్ వర్మ మాట్లాడుతూ అసలు నేరస్థుడిని తప్పించేందుకు పోలీసులు తన క్లయింట్‌ను బలిపశువు చేశారని ఆరోపించారు.

నా కొడుకు అశోక్‌ను కావాలని ఈ కేసులో ఇరికించినట్లు అర్థమైపోతుంది. అందుకే మేము గురుగ్రామ్ పోలీస్ సిట్ బృందం, పోలీసులపై కేసు వేస్తున్నాం. హత్య నేరాన్ని ఒప్పుకోమని నా కొడుకును దారుణంగా పోలీసులు హింసించారు. నా కొడుకుకి న్యాయం జరగాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై తగిన చర్యలు తీసుకోవాలి అని అశోక్ తండ్రి అమీర్‌చంద్ డిమాండ్ చేశారు.

## పాత ధాన్యం మిల్లులో గుర్తు తెలియని అస్థి పంజరం?

విస్తరించాడానికని షాపు వెనుక ఖాళీగా ఉన్న ప్రాంతాన్ని శుభ్రం చేయించడానికి శుక్రవారం తుప్పలు కొట్టే పనిని చేపట్టారు. దీనితో ఆ తుప్పలలో ఓ గుర్తు తెలియని మగ వ్యక్తి అస్తి పంజరం ఉన్నట్టు గుర్తించారు. మృతి చెందిన వ్యక్తి 20 నుంచి 30 సంవత్సరాలు వయస్సు ఉండవచ్చు... మృతుడు సుమారు 3 నెలల క్రితం మరణించి ఉండవచ్చన్నది పోలీసుల ప్రాధమిక విచారణలో వెల్లడైయింది. ఈ స్క్రేప్ దుకాణం ప్రక్కనే ప్లాస్టిక్ పైపులు షాపు ఉంది. 3 నెలల క్రితం ఈ స్క్రేప్ దుకాణం నుంచి ఏదో కంపు వస్తున్నట్టు ఈ షాపు యాజమాని గిన్నే జగన్నాధం గుర్తించారు. ఈ స్క్రేప్ దుకాణం మూసి ఉండటం, అందులో నుంచి కంపు రావడంతో ఏదో కుక్క చనిపోయి ఉంటుందని అనుమానం పడి ఊరుకున్నారు. తీరా శుక్రవారం స్క్రేప్ దుకాణం యాజమాని తుప్పలు కొట్టించడానికి సిద్దం అవ్వడం, అందులో పురుషుని అస్తి పంజరం లభ్యం కావడంతో చర్చనీయాంశం అయింది. ఈ మృతుడు దొంగా... దొరా అన్నా విషయం తేలాల్సి ఉంది. ఎందుకంటే ఈ షాపు స్క్రేప్ దుకాణం కావడం ... ఎవ్వరైన దొంగ ఈ వస్తువులు దొంగలించడానికి వచ్చి పొదల్ల నుంచి పారిపోవడానికి ప్రయత్నించినప్పుడు ఏ పామయినా కుట్టిందా ? లేదా ఈ వ్యక్తిని ఎవ్వరైన చంపేసి గుట్టు చప్పుడు కాకుండా ఇక్కడకు తీసుకు వచ్చి పడేసారా ? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు ఎవ్వరన్నది తేలితే తప్పా ... ఈ మిస్టరీ విడే పరిస్థితి కనిపించడం లేదు. మృతుడు వివరాలు తెలియాడానికి ఏ మాత్రం అవకాశాలు కనిపించడం లేదు. ఎందుకంటే మృతుడ్ని ఏ మాత్రం గుర్తు పట్టాడానికి వీలు లేకుండా ... కేవలం అస్తి పంజరం మాత్రమే ఉంది. మృతుని శరీరంపై పింకు టీ షార్టు, గ్రీన్ జీన్ ప్యాంటు ఉంది. మృతిని జేబిలో కొత్త 500, 100 నోట్లు ఉన్నాయి. ఈ నోట్లు కూడ చిరిగిపోయి ... పాడయి ఉన్నాయి. ఈ కేసును పెందుర్తి సి.ఐ జె.మురళి దర్యాప్తు చేస్తున్నారు. ఆయన సంఘటన స్థలాన్ని పరిశీలించి ... మృతిని అస్తి పంజారాన్ని కే.జి.హెచ్‌కు పంపించారు.

## విజయవంతంగా ముగిసిన 3వ ప్రపంచ విపత్తుల సదస్సు

జరిగిందని డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఇనీషియేటివ్స్ అండ్ కన్వర్జెన్స్ సొసైటీ కన్వీనర్ డాక్టర్ ఎస్. ఆనందబాబు తెలిపారు. శుక్రవారం సదస్సు ముగింపు అనంతరం కలక్టరేట్ నందు ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సదస్సునకు 60 దేశాల నుండి 1100 మంది ప్రతినిధులు హాజరైనారని, ఆంధ్రప్రదేశ్ నుండి సంబంధిత శాఖల నుండి సుమారు 500 మంది హాజరైనారని తెలిపారు.

డిమిక్స్ చైర్మన్ డాక్టర్ పిజి ధన్ చక్రవర్తి మాట్లాడుతూ శాస్త్రవేత్తలు, పరిశోధకులు, ప్రాక్టీషనర్లు 15 మంది వరకూ ఒకే వేదికపై హాజరు కావడం, ఉత్తమ ప్రమాణాలతో కూడిన అంశాలను చర్చించడం గొప్ప విషయమన్నారు. టెక్నికల్ కమిటీ సభ్యులు రే కంచర్ల మాట్లాడుతూ విపత్తులను ఆపలేం కానీ, వాటి వలన జరిగే నష్టాలను తగ్గించగలమని, అందుకోసం సన్నద్ధత అవసరమని, ఈ సన్నద్ధతపై పాఠశాల స్థాయి నుండి గ్రామస్థాయి వరకూ అవగాహన కలిగించాలని అభిప్రాయపడ్డారు. మన సన్నద్ధతతో రాను రాను మరణాలను తగ్గించగలిగామని, ఆస్తి నష్టాన్ని తగ్గించడానికి మరింత ప్రణాళికలు అవసరమని అన్నారు.

## ఏపీఈపీడీసీఎల్ వినియోగదారులకు 24 గంటలూ నిరంతర విద్యుత్

ఆదేశించారు. పాడయిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు పల్లెలలో 24 గంటలలోపు, మరియు పట్టణాలలో 12 గంటల లోపు మార్చవలసినదిగా ఆదేశించడమైనదని పేర్కొన్నారు.

పుణ్యక్షేత్రాలు మరియు పర్యాటక ప్రాంతాలలో యుజి (అండర్ గ్రౌండ్ ) కేబుల్ ప్రతిపాదనలు పంపడమైనదని అన్నారు. ప్రభుత్వ పథకాలైన ఎన్‌టిఆర్ జలసిరి, ఐసిడిఎస్., డిడిజి., డిడియుజివివై, ఎస్‌ఎజివైలకు త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా ఆదేశించారు. వ్యవసాయ వినియోగదారులకు ప్రస్తుతం పని చేయుచున్న పంపుల స్థానంలో 5000 కొత్త ఎనర్జీ ఎఫిషియంట్ పంప్ సెట్స్‌తో ఉచితంగా మార్పుచేయడం జరుగుతుందన్నారు.

వాచ్‌టి విద్యుత్ వినియోగదారులతో సమావేశం సందర్భంగా వారికి గల సరఫరా మరియు బిల్లింగ్ ఇబ్బందులను సరిచేయుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించడమైనది.

ఈ సమావేశంలో డైరెక్టర్ / ఆపరేషన్ బి. శేషుకుమార్, డైరెక్టర్ ఫైనాన్స్ టివిఎస్ చంద్రశేఖర్, ఎస్ఇ ఆపరేషన్స్ మరియు జిల్లాలోని డీఈలు, ఎస్ఏఓ, ఎడిఈలు, ఏఈలు, ఏఏఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంప్రూవుడ్ సాంబామాసూరి

### రైతుకు లాభం - ప్రజలకు ఆరోగ్యం -రైతుల ఇష్టాగోష్టితో శాస్త్రవేత్తల సూచన



పిఠాపురం : ఇంప్రూవుడ్ సాంబామాసూరితో ఒకవైపు రైతులకు లాభాలు, మరోవైపు ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. శుక్రవారం పిఠాపురం మండలం జల్లూరు గ్రామ శివారున జరిగిన రైతుల ఇష్టాగోష్టికి భారత వరి పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త ఎల్.వి.సుబ్బారావు, రాజు, సుందరం అనే శాస్త్రవేత్తలు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎల్.వి. సుబ్బారావు మాట్లాడుతూ ఇంప్రూవ్‌డ్ సాంబామాసూరిలో గ్లెసిమిక్ తక్కువగా ఉన్నదన్నారు. దాని వల్ల షుగర్ లెవెల్ సాధారణముగా ఉంచేందుకు ఉపయోగపడుతుందన్నారు. దానితో మిగతా వరిరకాలతో చూస్తే ఇది షుగరు రాకుండా ఉండేందుకు ఉపయోగపడుతుందన్నారు. అలాగే ఇది పూర్తిగా ఎండుతెగులు రాకుండా అడ్డుకుంటుందన్నారు. దానితో రైతులకు ఈ విత్తనము సాగుచేయడం వల్ల ఎండు తెగులు బెడద తీరిందన్నారు. ఎకరానికి 33 బస్తాల వరకు దిగుబడి వస్తుందన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 20వేల నుండి 30వేల వరకు సాగు జరుగుతుందన్నారు. కేవలం 120 రోజుల్లోనే ఈ సాగు రైతులకు అందుతుందన్నారు. ఈ 50 సంవత్సరాలలో భారతదేశ వ్యాప్తంగా 1180 వరి వంగడాలను శాస్త్రవేత్తలు విడుదలచేసారన్నారు. అలాగే 101 కెజీలు బస్తాలుగా బావిస్టన్‌తో శుద్ధి చేసి ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో గత 3 సంవత్సరాలుగా ఒక్కో రాష్ట్రానికి 500 నుండి 1000 బస్తాల వరకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. దీని వల్ల అధిక లాభాలు రైతులు పొందుతున్నారన్నారు. ఒక కొత్త వంగడం తయారు చేయాలంటే కనీసం 10 సంవత్సరాల సమయం పట్టేదన్నారు. ప్రస్తుతం బయోటెక్నాలజీ కారణంగా 3,4 సంవత్సరాలలో తయారు చేయగలుగుతున్నామన్నారు. అలాగే ఇంప్రూవ్‌డ్ సాంబామసూరి ఎండు తెగులును తట్టుకున్నట్లుగా అగ్నితెగులు, ఎండు తెగులు, దోమపోటు తెగులును కూడా తట్టుకొనే విధంగా ఓ క్రొత్త వంగడాన్ని కనిపెట్టేందుకు పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం ఎ.డి.ఎ. జి.వి. పద్మశ్రీ, పెద్దాపురం ఎ.డి.ఎ. వసంత తదితరులు పాల్గొన్నారు.

# 2019 అక్టోబరు 2 కల్లా స్వచ్ఛభారత్ సాకారం అయ్యే దిశగా అడుగులు

**- అనుభవాల ఆసరాగ పనితీరును మెరుగుపరుచుకొనేందుకు 2 రోజుల కలెక్టర్ల కాన్క్లేవ్ ప్రారంభం**

**- 14 రాష్ట్రాల నుండి కాన్క్లేవ్‌కు హాజరైన జిల్లా కలెక్టర్లు, స్వచ్ఛభారత్ మిషన్ సీఈఓలు**

**- రాష్ట్రాల వారీగా అమలు చేస్తున్న వినూత్న విధానాలు, ఎదుర్కొంటున్న అవరోధాలు, భవిష్యత్ ప్రణాళికలను వివరించిన ప్రతినిధులు**

విశాఖపట్నం, : దేశ ప్రధాని నరేంద్ర మోది పిలుపుని పురస్కరించుకొని 2019 అక్టోబరు 2 కల్లా స్వచ్ఛభారత్ సాకారమయ్యే దిశగా అడుగులు మొదలయ్యాయి. పలు రాష్ట్రాల అనుభవాలను ఆసరాగా తీసుకొని పనితీరును మెరుగుపరుచుకొని సకాలంలో లక్ష్యాన్ని సాధించేందుకు రెండు రోజుల జిల్లా కలెక్టర్ల కాన్క్లేవ్ విశాఖ నగరంలో శుక్రవారం ప్రారంభమయింది. కేంద్ర త్రాగునీరు, పారిశుద్ధ్యశాఖ కార్యదర్శి వి.రాధ, రాష్ట్రపంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ కె. జవహర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన తొలిరోజు కాన్క్లేవ్‌కు 14 రాష్ట్రాలకు చెందిన జిల్లా కలెక్టర్లు, స్వచ్ఛభారత్ మిషన్ ముఖ్యకార్యనిర్వాహణ అధికార్లు హాజరయ్యారు. బహిరంగ మలవిసర్జన రహితంగా, సంపూర్ణ పారిశుద్ధ్య రాష్ట్రాలుగా తీర్చిదిద్దేందుకు ఆయా రాష్ట్రాల్లో అమలు చేస్తున్న వినూత్న విధానాలను ఈ కాన్క్లేవ్‌కు హాజరైన ప్రతినిధులు వివరించారు. అమలులో ఎదుర్కొంటున్న అవరోధాలను అధిగమిస్తూ, భవిష్యత్ ప్రణాళికలను రూపొందించుకొనేందుకు వీలుగా జరిగిన తొలిరోజు చర్చలు ఫలవంతంగా ముగిసాయి.

కేంద్ర త్రాగునీరు, పారిశుద్ధ్యశాఖ కార్యదర్శి వి.రాధ మాట్లాడుతూ 2019 అక్టోబరు 2న జాతిపిత మహాత్మాగాంధి 150వ జయంతి ఉత్సవాలు జరగనున్నాయన్నారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని ఆ మహాత్ముడు కలగన్న స్వచ్ఛభారత్‌ను సాకారం చేసేందుకు జిల్లా కలెక్టర్లు అధికారులు కృషిచేయాలని ఆమె కోరారు. ఇదే ఆమహాత్మునికి అందజేయాల్సిన నిజమైన నివాళి అని ఆమె అన్నారు. దేశవ్యాప్తంగా 14 మిలియన్‌ల మరుగుదొడ్లను నిర్మించాలని, సంపూర్ణ పారిశుధ్యాన్ని సాదించాలని, ఘనవ్యర్థాల నిర్వాహణకు చక్కని మార్గం చూపాలనె లక్ష్యంతో స్వచ్ఛభారత్ మిషన్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్రాలవారీగా ఎదుర్కొనే సమస్యలను అధిగమిస్తూ స్వచ్ఛభారత్ సాధనకు నిర్వహిస్తున్న ఈ కాన్క్లేవ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ కె. జవహర్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛభారత్ సాధనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు రాజకీయ ప్రముఖులు కూడా పెద్ద ఎత్తున సహకరిస్తున్నారని, గతంలో ఇటువంటి పరిస్థితులు ఉండేవికావని అన్నారు. రాష్ట్రాన్ని సంపూర్ణ పారిశుద్ధ్య, బహిరంగ మలవిసర్జన రహితంగా తీర్చి దిద్దేందుకు ఉద్యమస్థాయిలో పలు కార్యక్రమాలను అమలుచేయడం జరుగుచున్నాయన్నారు. స్థానిక నాయకులను, ఎస్.హెచ్.జి మహిళలను చైతన్యపరిస్తే గ్రామాల్లో పెద్దఎత్తున చైతన్య వచ్చి లక్ష్యసాధన సులభం అవుతుందన్నారు. రాష్ట్రస్వచ్ఛాంధ్రప్రదేశ్ మిషన్ డైరక్టర్ మురళీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు జిల్లాలను ఇప్పటికే బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. మరో ఐదు మాసాల్లో రాష్ట్రవ్యాప్తంగా ఇరవై లక్షల మరుగుదొడ్లను నిర్మించి 2018 మార్చి మాసాంతరానికల్లా బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ జిల్లాలో అమలు చేస్తున్న వినూత్న విధానాలు, అవరోధాలను అధిగమించేందుకు తీసుకున్న చర్యలు, భవిష్యత్ ప్రణాళికలను చార్ట్‌లో వివరిస్తూ కాన్క్లేవ్ అందజేశారు. ప్రముఖంగా విశాఖ ఏజెన్సీలో నిరక్షరాశ్యత, అవగాహనా రాహిత్యం, మరుగుదొడ్ల నిర్మాణంలో ప్రతియూనిట్ పై ఐదువేల రూపాయిలు అధికంగా వెచ్చించాల్సి ఉన్నందున లక్ష్యాలు సకాలంలో సాధించలేకపోవుతున్నట్లు వివరించారు. ఈసమస్యను అధిగమించేందుకు ట్రైబెల్ సబ్‌ప్లాన్ నిధులను, విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయి అధికార్లను, ఎస్.హెచ్.జి మహిళలను, ఉపాధికూలీలను, విద్యార్థులు, తల్లితండ్రులను పెద్దఎత్తున ఈ ఉద్యమంలో భాగాస్వాములను చేసే విన్నూత్న విధానాలను జిల్లాలో అమలు పరుస్తున్నట్లు వివరించారు. రాష్ట్రస్వచ్ఛంధ్రామిషన్ ఉపాధ్యక్షుడు సి.ఎల్. వెంకట్రావు, కేంద్ర స్వచ్ఛభారత మిషన్ డైరక్టర్లు సునాళిఘోష్, యుగల్ కిషోర్ జోషి, జిల్లాకలెక్టర్లు ధనంజయ్‌రెడ్డి, ప్రద్యుమ్న తదితరులతో పాటు తెలంగాణ, అస్సాం, మధ్యప్రదేశ్, గుజరాత్, తమిళనాడు, కర్నాటక, ఒడ్డిస్సా, పాండిచెర్రీ, జమ్మూకాశ్మీర్, మహారాష్ట్ర, చత్తీస్‌గడ్, రాజస్తాన్ తదితర 14 రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు ఈ కాన్క్లేవ్‌లో పాల్గొన్నారు.


జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్లు



కాన్క్లేవ్ సదస్సులో ప్రసంగిస్తున్న దేశ, విదేశీ ప్రతినిధులు


కాన్క్లేవ్ సదస్సులో పాల్గొన్న విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, విజయనగరం కలెక్టర్ వివేక్‌యాదవ్, శ్రీకాకుళం కలెక్టర్ ధనుంజయ్ రెడ్డి, విజయనగరం జేసీ బాలాజీ శ్రీ లత్కర్

## బాలామృతంతో పిల్లలలో పౌష్టికత్వం

**అంగన్‌వాడీ పిల్లలకు బాలామృతం ప్యాకెట్ల పంపిణీ చేసిన కార్తీక్ (కుట్టా)**


*అంగన్‌వాడీ కేంద్రంలో బాలామృతం ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న 41వ వార్డు టిడిపి యువ నాయకుడు కార్తిక్ (కుట్టా)*

కంచరపాలెం : పిల్లల సంపూర్ణ ఆరోగ్య ఎదుగుదలకు పౌష్టికాహారం తప్పని సరిగా అందించాలని 41వ వార్డు టిడిపి యువ నాయకుడు కార్తీక్ (కుట్టా) పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక వార్డులో సిద్ధార్థ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాలలోపు పిల్లలకు బాలామృతం ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం కార్తీక్ (కుట్టా) మాట్లాడుతూ చిన్నపిల్లలకు పౌష్టికాహార లోపం ఉండడంతో వారిలో ఎదుగుదల లోపం కనిపిస్తుందని, దాని నివారణకు బాలింతలు తగు శ్రద్ధ తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. నేటి బాలలే రేపటి పౌరులని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నపిల్లలలో పౌష్టికాహార లోపం నివారణకు బాలామృతం ప్యాకెట్లను ప్రభుత్వం పంపిణీ చేస్తున్నట్లు కార్తీక్ (కుట్టా) తెలియజేశారు.

ఇందులో భాగంగా ప్రభుత్వ ఆశయాల సాధనకు 41వ వార్డులోగల అంగన్‌వాడీ కేంద్రంలో బాలామృతం ప్యాకెట్లను బాలింతలు, చిన్నపిల్లలకు పంపిణీ చేయడం జరిగిందని కార్తీక్ (కుట్టా) పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగల అప్పలరాజు, జన్మభూమి కమిటీ సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

**సమగ్ర రవాణా ప్రణాళికతో**

## పట్టణ రవాణాకు చర్యలు

**(కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్)**

**అర్బన్ మాస్‌ట్రాన్సిట్ ఉపాధ్యక్షులు రామకృష్ణ**

విశాఖపట్నం : సమగ్ర రవాణా ప్రణాళికతో పట్టణ రవాణాకు చర్యలు తీసుకుంటున్నట్లు న్యూఢిల్లీకి చెందిన అర్బన్ మాన్‌ట్రాన్సిట్ సంస్థ ఉపాధ్యక్షులు రామకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం జీవీఎంసీ కాన్ఫరెన్స్ హాల్‌లో డ్రాఫ్ట్ ఫైనల్ రిపోర్టు వివరాలను ఆయన పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా స్టేక్‌హోల్డర్స్‌కు వివరించారు. ఫైనల్ ముసాయిదాను ఖరారు చేసి ప్రభుత్వానికి సమర్పించేందుకు ముందు స్టేక్‌హోల్డర్స్ సలహాలు, సూచనల కోసం చర్చించనున్నట్లు పేర్కొన్నారు. కన్సల్టెంట్‌గా శక్తివంచన లేకుండా నివేదిక రూపొందించినట్లు చెప్పారు.

కార్యక్రమంలో స్టేక్‌హోల్డర్స్ జీవీఎంసీ కమిషనర్ ఎం.హరినారాయణన్, వుడా వీసీ పి.బసంత్‌కుమార్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ ఎస్.వెంకటేశ్వరరావు, డీసీపీ (ట్రాఫిక్) మహేంద్ర పాత్రుడు, ఏసీపీ కింజరాపు ప్రభాకరరావు, ఆర్‌టిసి డివిఎం సత్యనారాయణ, అయికాం ప్రతినిధి, అమరావతి మెట్రోరైల్ సిజిఎం కెవి నాగరాజు, మెట్రో ఇఇ రవి తదితరులు పాల్గొన్నారు.

**ఈనెల 12న**

## రాజగోపుర నిర్మాణానికి శంకుస్థాపన



విశాఖపట్నం: నగరంలోని జంగదాంబ జంక్షన్ వద్ద అంబికాబాగ్‌లో గల శ్రీ కనక మహా లక్ష్మి అమ్మవారి దేవస్థానం దత్తత దేవాలయమగు శ్రీ సీతారాం చంద్ర స్వామి వారి దేవస్థానంలో రాజగోపురం శంకుస్థాపనకు ఈనెల 12వతేదీన ఆదివారం జరుగుతుందని ఉప కలెక్టర్ ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.జ్యోతి మాధవి అన్నారు. ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాదుతూ శ్రీ సంపత్ వినాయఘర్ దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త టిఎస్.రాజేశ్వరన్ వారి ప్రోత్సాహంతో నూతనంగా రూ.1,20,00, 000/-ల వ్యయంతో రాజగోపుర నిర్మాణం జరుగుతుందని అన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయ నిర్మాణంనకు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నిధులు, దాతల విరాళములు, సిజెఎఫ్ నిధులలతో చేయుట జరిగినదని, ఇంకనూ అభివృద్ధి కార్యక్రమములు జరగవలసియున్నదని దీనికి సంబంధించి దాతలు భూరి విరాళములు ఇచ్చి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరుయున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపకలెక్టర్, కార్య నిర్వహణాధికారి యస్‌జె. మాధవి, సి.హెచ్. చంద్రరావు, ఆర్.చలపతిరావు, వి.విజయ కుమార్, సి.హెచ్.దుర్గాప్రసాద్, సిహెచ్‌వి.రమణ, వి.రాం బాబు, పి.రామారావు, ఎస్.ఎన్.మూర్తి, రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంగీతాభిమానులకు పండుగ

**- విభిన్న కళారూపాల ప్రదర్శన**

**- జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్**



విశాఖపట్నం: సంగీతాభిమానులను అలరించే సాగరతీరం వేదిక కానున్నదని, సాగర తీరంలో ఇసుకు తిన్నెలపై రెండు రోజుల పాటు సంగీత కార్యక్రమాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరవాసులతో పాటు విశాఖ వచ్చే పర్యాటకులకు ఉల్లాసపర్చేందుకు పర్యాటకాభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్వహించనున్న వేడుకలు నిర్వహించే కార్యక్రమాల వివరాలను నేడు ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు విజయ్ హెగ్డేల సంగీత విభావరి సా.4.30 గంటలకు, సాంస్కృతిక కార్యక్రమాలపై వర్క్‌షాప్ 5 గంటల నుండి రాత్రి 8.30 వరకు సంగీత సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని, ఈనెల 12 ఉదయం 7 గంటలకు డబ్లీ సంగీత కార్యక్రమం, సా.4.30 స్థానిక కళాకారులచే వర్క్‌షాప్, 5 గంటల నుండి రా.8 గంటల వరకు వివిధ సంగీత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాలకు అందరూ ఆహ్వానితులేనని తెలిపారు.

**ఈ నెల 14 నుంచి**

## గ్రంధాలయం వారోత్సవాలు


**విలేకర్లతో మాట్లాడుతున్న సబ్బవరం గ్రంధాలయాధికారి పి.వి.రమణ**

సబ్బవరం: జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను ఈనెల 14వ తేదీ నుంచి 20వతేదీ వరకు సబ్బవరం గ్రంధాలయంలో వారోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తు న్నామని గ్రంధాలయ అధికారి పి.వి.రమణ శుక్రవారం విలేకర్లకు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రంధాలయ వారోత్స వాలు నిర్వ హణకు సహాయ, సహకారాలను అందించాలని కోరారు. ఈనెల 14న మంగళవారం ఉదయం 9గంటలకు పతాకావిష్కరణ, 15న బుధవారం ఉదయం 9 గంటలకు పుస్తక ప్రదర్శన, సాయంత్రం 3 గంటలకు ధరావత్తు సేకరణ, 16న గురువారం ఉదయం 10 గంటలకు చిత్రలేఖనం (డ్రాయింగ్‌నకు సరిపడే వస్తువులు వారే సమకూర్చకొనవలెను) 17న శుక్రవారం ఉదయం 10 గంటలకు వ్యాసరచన పోటీలు, 18న శనివారం ఉదయం 10 గంటలకు 8,9,10 తరగతి విద్యార్థులకు జనరల్ క్విజ్ పోటీలు, 19న ఆదివారం ఉదయం 10 గంటలకు ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ముగ్గుల పోటీలు జరుపబడును. 20వతేదీన ఉదయం 10 గంటలకు గ్రంధాలయ వారోత్సవ ముగింపు సమావేశం నిర్వహించబడును.

ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడునని అన్నారు. కావున విద్యార్థులు, ప్రజలు మరియు గ్రామ పెద్దలు పాల్గొని ఈ వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

## విభాగాలను పరిశీలించిన వీసీ



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయం కేంద్ర పరిపాలనా కార్యాలయంలో పలు విభాగాలను వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు శుక్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరు పట్టికలు, పనివేళలు, విధుల నిర్వహణను పరిశీలించారు. ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరుకావాలని సూచించారు. దస్త్రాల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. వర్సిటీ పరిపాలన సక్రమంగా, సమర్థవంతంగా జరగడంలో ప్రతీ ఉద్యోగి పాత్ర ఎంతో కీలకమన్నారు. దీనిని గుర్తెరిగి నడచుకోవాలన్నారు.

# విజయభాను సంపాదకీయం

## తిన్న ఇంటికే కన్నం చందాన..

అంతర్జాతీయ చదరంగంలో ప్రాబల్య శక్తులు పావులు కదపడం సహజం. అమెరికా కూడా ఇందుకు మినహాయింపు కాదు. కానీ అమెరికా సౌదీ అరేబియాను ముందు పెట్టి ఇప్పటివరకు అనుసరించిన విధానాలన్నీ బెడిసి కొట్టడమే కాకుండా ప్రపంచశాంతికి భంగకరంగా మారాయి. అఫ్ఘానిస్థాన్‌లో సోవియెట్ అనుకూల ప్రభుత్వాన్ని కూలదోయడానికి పాకిస్థాన్‌ను వేదికగా చేసుకొని సౌదీ అరేబియా ద్వారా తాలిబన్లను సృష్టించింది. చివరికి ఈ తాలిబన్లు అమెరికాకే పక్కలో బల్లెం మాదిరిగా తయారయ్యారు. పశ్చిమాసియాలో అమెరికా నేతృత్వంలోని సౌదీ అరేబియా- ఇజ్రాయెల్ కూటమి కయ్యానికి కాలు దువ్వుతున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. సౌదీ అరేబియాలోని ఆంతరంగిక పరిణామాలు, సౌదీ కేంద్రంగా పశ్చిమాసియాలో చెలరేగుతున్న ఉద్రిక్తతలు రెండూ అవాంఛనీయమైనవే. సౌదీ అరేబియాలో అసలే రాజరికం అమలులో ఉన్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య ఉద్యమాలు చెలరేగుతున్న కాలంలో కూడా చమురు వనరులు పుష్కలంగా ఉన్న అర బ్బు దేశాలలో రాచరికాలను అమెరికా కాపాడుతూ వచ్చింది. సౌదీ అరేబియాలో అదే రాచరి క ప్రభుత్వం మరింత కరుకుగా మారింది. సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్)కు అమెరికా మద్దతు ప్రత్యేకించి ట్రంప్ తోడ్పాటు పూర్తిగా ఉన్నది. దేశంలో చెప్పుకోదగి న అధికార కేంద్రాలు అంటూ ఏమీ మిగులకుండా తీవ్ర అణచివేతను ఎంబీఎస్ అమలు చేస్తున్నాడు. అవినీతి వ్యతిరేక పోరాటం పేరుతో రాజకుటుంబాల వారితో సహా అనేక మంది అధికారులను నిర్బంధించాడు. ఇటీవలి కాలంలోనే పదకొండు మంది రాకుమారులను అరెస్టు చేయించాడు. మహిళలను కారు నడుపుకోవడానికి, క్రీడలు చూడటానికి అనుమతించడం వం టి ఒకటి రెండు చర్యలను చూపించి యువరాజు దేశాన్ని ఆధునిక మార్గంలో నడిపిస్తున్నట్టు ప్రచారం సాగుతున్నది. ఇంతకాలం దేశంలో ఆహారం, విద్య, వైద్యం మొదలైన రంగాలలో ఉన్న సబ్సిడీలను తొలిగించడం, దేశంలో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టడం వల్ల ప్రజలలో వ్యతిరేకత పెరుగుతుందనే కారణంగానే భారీ ఎత్తున నిర్బంధకాండ అమలు చేస్తూ, సౌదీ యువరాజు రాచరికం కన్నా ఘోరమైన నిరంకుశత్వాన్ని అమలు చేస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. ఏ దేశంలోనైనా ప్రభుత్వ ఆంతరంగిక, విదేశాంగ విధానాల మధ్య స్వభావరీత్యా సామ్యం ఉం టుంది. దేశీయంగా నిరంకుశంగా ఉండే ప్రభు త్వం, ఇతర దేశాల పట్ల కూడా మొరటుగానే వ్యవహరిస్తుంది. అమెరికా ఎగేసే కొద్దీ సౌదీ అరేబియా యువరాజు సల్మాన్ పశ్చిమాసియా లో అనుసరిస్తు న్న విధానం కూడా ప్రమాదకరంగా ఉన్నది. యువరాజు సల్మాన్ పెత్తనం మొదలైన తరువాత సౌదీ అరేబియా చేపట్టిన ప్రధాన చర్య యెమెన్‌లో తలదూర్చడం. యెమెన్ ఇప్పటికే కడు పేద దేశం. యెమెన్‌లో హౌతీ తిరుగుబాటుదారుల ప్రాబల్యం పెరుగడంతో అధికారం కోల్పోయిన హదీకి సౌదీ అరేబియా ఆశ్రయం ఇచ్చింది. 2015 మార్చి నుంచి యెమెన్‌పై వైమానిక దాడులు సాగిస్తున్నది. అక్కడి ప్రజలకు ఆహారం, ఔషధాలు అందకుండా కట్టడి చేస్తున్నది. దీంతో ఇరాన్ మద్దతు గల హౌతీలకు, సౌదీ అరేబియాకు మధ్య పోరాటానికి యెమె న్ యుద్ధరంగంగా మారింది. సౌదీ అరేబియా వైమానిక దాడుల వల్ల పదివేల మంది మరణించా రు. యువరాజు సల్మాన్ చేసిన మరో ఘనకార్యం ఖతర్‌తో కయ్యానికి దిగడం. ఖతర్ అమెరికా అనుకూల దేశమే అయినప్పటికీ, సొంత ఆలోచనలతో నిలదొక్కుకుంటున్నది. తనకంటూ టీవీ చానెల్ పెట్టుకున్నది. అరబ్బు దేశాలలో ఉద్యమాలకు మద్దతు ఇస్తున్నది. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాల మాదిరిగా అమెరికాకు పూర్తి చెప్పు చేతల్లో ఉండటం లేదు. దీంతో అమెరికా సూచనల మేరకు సౌదీ అరేబియా ఖతార్‌పై ఆంక్షలు విధించింది. లెబనాన్‌లో కొద్దికాలం కిందట రెండు వర్గాలు ఏకాభిప్రాయానికి వచ్చి సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పా టు చేశాయి. ఇందులో ఒక వర్గానికి చెందిన నాయకుడు హరీరి చేత రాజీనామా చేయించడం సౌదీ అరేబియా అక్కడ సంక్షోభాన్ని సృష్టించింది. అరబ్బు ప్రాంతంలో సున్నీ, షియా కలహాలను పెంచి పోషించడం ద్వారా దీర్ఘకాలికంగా ఘర్షణలు రేపాలనే అమెరికా పథకంలో సౌదీ అరేబియా పావుగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి.

## విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఘన నివాళ్లు

### ఒక్క రోజు జీతం కేటాయించిన నర్సీపట్నం డిఎఫ్ఒ

నర్సీపట్నం : విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారిని ఘనంగా నివాళ్లు అర్పించడంతో పాటు ఫారెస్ట్ అమరవీరుల కుటుంబాలకు భరోసా కల్పించే విధంగా తన వేతనం నుండి ఒక్క రోజు జీతం వితరణగా ఇస్తున్నట్లు డిఎఫ్ఒ డాక్టర్ జి.శేఖర్‌బాబు ప్రకటించారు. శుక్రవారం తన కార్యాలయం ఫారెస్ట్ శాఖ విధి నిర్వహణలో అశువుల బాసిన ఉద్యోగులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. స్మగ్లర్ వీరప్పన్ చేతిలో హతుడైన ఐఎఫ్ఎస్ అధికారి శ్రీనివాస్‌ను తలంచుకొని మౌనం పాటించారు. అనంతరం అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫారెస్ట్‌శాఖ ఉద్యోగం కత్తి మీద సాము వంటిందన్నారు. అడవులు లేకుండా మానవ మనుగడ లేదన్నారు. ప్రతీ మనిషికి ఇంటికీ, కంపెనీలోనూ అడవులకు సంబంధించిన వస్తువు ఉంటాయనాన్రు. అటువంటి అరుదైన, విలువైన సంపదను కాపాడే బాధ్యత మనందరిపైనా ఉందన్నారు.



మాట్లాడుతున్న డిఎఫ్ఒ

**గంజాయి సాగుపై నిరంతర నిఘా:**

గంజాయి సాగును గుర్తించి ప్రతీ ఎఫ్ఎస్ఒ రేంజి కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. తమిళనాడు వ్యాపారస్తుల వల్ల తప్ప స్థానిక గిరిజనులు గంజాయి పండించాలని ఆసక్తి చూపడం లేదని గుర్తించామన్నారు. ఆర్ఒఎఫ్ఆర్ భూముల్లో ఎక్కడ గంజాయి పంట ఉన్నా పట్టాలు రద్దు చేయడ, పంట ద్వంసం చేయడం చేయాలని ఆదేశాలు ఇచ్చారు. అత్యవసర సమయాల్లో పోలీసు విభాగం సమన్వయం ఉంటుదన్నారు. ప్రతీ ఎఫ్ఎస్ఒ తన పరిధిలో ఉన్న మొత్తం అటవీ భూమిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు.

**ఒక్కరు కొరకు అందరూ పని చేద్దాం:**

విధి నిర్వహణలో విశాఖ ఏజెన్సీలో ప్రమాదమే అన్నారు. మూడు రంగురాళ్ల క్వారీలో 186 టేకు ప్లాంటేషన్లు, విశాల ఫారెస్ట్ భూమి ఉన్నాయన్నారు. ఎక్కడైనా ఒక్క ఉద్యోగి విధి నిర్వహణలో ఇబ్బందులు అందరూ ఉద్యోగులు ఐక్యమై సమస్య పరిష్కారానికి ముదుకు రావాలని పిలుపునిచ్చారు. బేస్ క్యాంపులు, చెక్‌పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు.

ప్రమాదాన్ని గుర్తిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రేంజ్ అధికారులు బివి.ర.మణ, మహ్మద్ షరీఫ్, ఎస్.సుబ్బా రావు, మర్రిపాలెం, కేడిపేట తదితర ప్రాంతాల నుంచి ఏబిఒలు, ఎఫ్‌బిఒలు, ఎఫ్ఎన్ఒలు కార్యాలయ సూపరిం డెంట్ ఉమాదేవి, సిబ్బంది వెంకట్రావు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నిరోధించాలి




మాట్లాడుతున్న బాలల హక్కుల ప్రజాధ్వని రాష్ట్ర స్థాయి వైస్ ప్రెసిడెంట్ పి.అప్పలనాయుడు

నర్సీపట్నం : నర్సీపట్నం స్థానిక కళా ప్రియదర్శిని నవనిర్మాణ సమితి కార్యాలయంలో బాలల హక్కులు చట్టాలుపై జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గెడ్డం విజయలక్ష్మి మాట్లాడుతూ బాల్యవివాహాల జరగకుండా అరికట్టాలని, బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా అరికట్టాలన్నారు. భవిష్యత్‌లో మండల స్థాయిలో విద్యాహక్కు చట్టంపై స్థానికంగా ఉన్న సంస్థలతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. అందరూ అందరూ సహకరించాలన్నారు. జిల్లా ప్రతినిధులు హాజరై వారి వారి మండలాల్లో పాంశాలల్లో మౌలిక వసతులను గూర్చి, చిన్న పిల్లలపై అత్యా చారాల జరుగుతున్నవని వాటిని అరికట్టుటకు, బాల్యవివాహాలు అరికట్టుటకు ప్రతీ పంచాయతీలో గ్రామస్థులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రభుత్వ వారు అవగాహన కల్పించి ఇటువంటి దుశ్చర్యలు నివారించాలని పాఠశాలల వసతులు మెరుగుపరిచి ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం బాలల హక్కుల ప్రజాధ్వని రాష్ట్ర స్థాయి వైస్ ప్రెసిడెంట్ పి.అప్పలనాయుడు పాల్గని బాలల హక్కులూచట్టాలు పాఠశాలల మౌలిక వసతులపై, మూసివేతకు గురైన పాఠశాలలను తెరిపించుట, విద్యా హక్కు చట్టం, బాలల హక్కు పరిరక్షణకై పూర్తిస్థాయిలో అమలు పరచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ టి.అన్నపూర్ణ, జి.శ్రీనివాస్, వి.అప్పారావు, పి.నాగరాజు, వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పల్లెనిద్రలో అధికారుల నిలదీత

నాతవరం : ఉపాధి హామీ పథకం కూలీల వేతనం నెలల తరబడి రాలేదని గునుపూడి గ్రామస్థులు పల్లెనిద్రకు వచ్చిన అధికారులను నిలదీశారు. ఈ మేరకు గురువారం రాత్రి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం చేశారు. డిపిఒ కృష్ణకుమారి గ్రామంలో పల్లెనిద్రలో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఇంకుడు గుంతలు నిర్మించాలని చెప్పారని, అయితే నిర్మించు కుంటే ఇప్పటికి బిల్లులు ఇవ్వడం దారుణమన్నారు.



మాట్లాడుతున్న డిపిఒ కృష్ణకుమారి

డ్వాక్రా సంఘాలకు బ్యాంకులు సరిగ్గా సేవలు అంద లేదని, బ్యాంకుమిత్రకు ఏడాదిన్నర కాలం వేతనం ఇవ్వలేదని గ్రామస్థులు ఆమెకు తెలియజేశారు. ఈ సందర్భంగా డిపిఒ మాట్లాడుతూ త్వరలో ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆమెతో పాటు ఎంపిడిఒ ఎల్.యాదగిరీశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు సత్యనారాయణ, సర్పంచ్ స్వామి నాయుడు, ఎంపిటిసి చింతకాయల నాగవెంకటశివ, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సిసిడిపిలో ఆదివాసీలుకు 250 యూనిట్లు

కొయ్యూరు : సమగ్ర అభివృద్ధి పథకం(సిసిడిపి)లో ఆదివాసీలకు యూనిట్లు మంజూరు చేస్తామని ఆదివాసీల సంక్షేమ విభాగం వెలుగు ఏపిఎం సురేష్‌కుమార్ తెలిపారు. ఆయన స్థానిక వెలుగు కార్యాలయంలో లబ్ధిదారులతో మాట్లాడారు. ఏజెన్సీ 11 మండలాల్లో 250 మందికి యూనిట్లను పూర్తి సబ్సిడితో రూ.లక్ష చెల్లిస్తామని చెప్పారు. అయితే గతంలో మాదిరిగా మేకలు, గొర్రెలను మంజూరు చేయడం లేదని చెప్పారు. వ్యవసాయానికి సంబంధించిన లేదా ఇతర అంశాలకు చెందిన యూనిట్లను మంజూరు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వెలుగు ఏపిఎం ఈశ్వరరావు, సీతారామయ్య పాల్గొన్నారు.

# కవి సమయం

## విరాట్పురుషుని విశ్వరూపం

విరాట్ స్వరూపంలో భూత, భవిష్యత్, వర్తమాన విశ్వం అంతా కనపడుతుంది
1. ఆవరణాలు : ఇవి విరాట్పురుషుని శరీరాన్ని కప్పి ఉన్నాయి.
భూమి, నీరు, వాయువు, ఆకాశము, అహంకారము, మహత్తత్వము
యీ శరీరంలో ధారణకు ఆశ్రయమైన విరాట్పురుషుడు ప్రకాశిస్తున్నాడు
ఆ మహాత్ముని అరికాలు - పాతాళ లోకం
కాలిమునివ్రేళ్లు, మడమ, చీల - రసాతలం,
మండలు - తలాతలం
పిక్కలు - సుతలం
మోకాళ్లు- వితలం, అతలం
కటి ప్రదేశం ( మొల ) - భూతలం
బొడ్డు - ఆకాశం
వక్షస్థలం - గ్రహాలు, తారకలు, నక్షత్ర లోకం
మెడ - మహర్లోకం
ముఖం - జనలోకం
శిరస్సు - సత్యలోకం
భుజదండాలు - ఇంద్రాదులు
చెవులు, దిక్కులు - శ్రోత్రం శుధం
ముక్కుపుటాలు - అశ్వినీ దేవతలు
ముక్కు - గంధం
... (సశేషం)...

...కవితా రచన
ప్రొ.అప్పాజి భగవాన్

# పంచాంగం

మాసం : కార్తీక, తిథి : అష్టమి సా. 5.51
ఆశ్లేష సా. 4.40 వ.ఉ. 6.02ల 7.33 వ.తె. 4.11ల 5.43
శనివారం 11-11-2017

**మేషం** : ఉద్యోగులకు పై అధికారుల ఒత్తిడి కలుగుతుంది. అవసరాలకు అనుకున్న సమయానికి ధనం చేతికి అందుతుంది. రాజకీయ నాయకులకు అనుకూలం. నూతన వ్యాపారములు చేయువారికి అనుకూలించును. ఆరోగ్యం బాగుంటుంది. పాత సన్నిహితులను కలుసు కుంటారు. **వృషభం** : దూర ప్రయాణములు చేస్తారు. దర్ఘీరోగులు మాత్రం జాగ్రత్త అవసరం. పెద్దల సహకారం కలుగును. శరీర ఒత్తిడి అలసట ఎక్కువగా ఉంటుంది. నిరుద్యోగులకు ఉపశమనం కలుగుతుంది. పెద్దల సహకారం కలుగును. **మిథునం** : దూరపు బంధువులతో ఇష్టాగోష్ఠి చేస్తారు. నూతన సినీ రంగంలో ప్రవేశించు వారికి గుర్తింపు కలుగుతుంది. విందు, వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం బాగుండును. **కర్కాటకం** : వృత్తి వ్యాపారాలు చేయువారు ముఖ్యమైన నిర్ణ యాలు తీసుకుంటారు. ఆధ్యాత్మిక, దైవ, సేవా కార్యక్రమాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. మీ బాధ్యతలు ఇతరులకు అప్పగించవద్దు. ఎంత సంపాధించినా ధనం నిలబెట్ట లేకపోతారు. మీ ప్రత్యర్థుల విష యంలో అప్రమత్తంగా మెలగండి. సహోద్యోగులు మనసు తెలిసి వ్యవహరిస్తారు. **సింహం** : ఆర్థిక విషయాలలో ప్రోత్సాహకరంగా వుంటుంది. కష్టమైన పనులన్నింటిని దిగ్విజయంగా పూర్తిచేస్తారు. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు దూరంగా ఉండటం మంచిది. కుటుం బీకులు మీ అభిప్రాయాలతో ఏకీభవిస్తారు. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయలు, చిరు వ్యాపారులకు పురోభివృద్ధి. **కన్య** : బంధుమిత్రులను కలుసుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనస్సుకు ఆనందం కల్గించే పరిణామాలు చోటు చేసుకుంటాయి. ఆర్థికంగా లాభం. ప్రియతముల వైఖరిలో మార్పు, ఆనం దం కలుగుతుంది. **తుల** : బంధువుల ఆకస్మిక రాక మీకు ఎంతో ఆశ్చ ర్యానికి గురి చేస్తుంది. ఏదన్న అమ్మకానికి చేయు ప్రయత్నాలలో సఫలీకృతులు కాగలరు. నిరుద్యో గులకు సదవకాశాలు లభించినప్పటికిని వాటిని సద్వినియోగం చేసుకొలేకపోతారు. ఓర్పు పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. పొదుపు ఆవశ్యకతను గుర్తిస్తారు. **వృశ్చికం** : రిటైల్, రియల్ ఎస్టేట్ రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. మీరు మార్పు కోసం ఆరాటపడతారు. కొత్త ఆలోచనలు మీ మదిలో మెదులు తుంటాయి. **ధనుస్సు** : బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల అవసరం. పెద్దల ఆరోగ్యము గురించి ఆందోళన చెందుతారు. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. ప్రైవేటు సంస్థలలోని వారికి పనిభారం అధికమవుతుంది. **మకరం** : వృత్తి వ్యాపారాలకు సంబంధించి ముఖ్యమైన నిర్ణయాలు తీసు కుంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల ధోరణి ఆందోళన కలిగిస్తుంది. మిత్రులను కలుసుకుంటారు. సోదరీ, సోదరులతో ఏకీభవించలేరు. ఉద్యోగస్తులు అధికారులతో సంభాషించు నప్పుడు మెళుకువ అవసరం. **కుంభం** : బ్యాంకుల ఆర్థిక సంస్థలతో వాయిదా పడతాయి. స్త్రీలు టి.వి.ఛానెళ్ళ కార్యక్రమాల్లో రాణి స్తారు. విద్యార్థుల్లో మనోధైర్యం, ఏకాగ్రత నెలకొంటాయి. దూర ప్రయాణాలు, పుణ్యక్షేత్రాల సందర్శనలకు పథకాలు రూపొందిస్తారు. మీ అలవాట్లు, బల హీనతలు గోప్యంగా ఉంచటం క్షేమదాయకం. ఖర్చులు పెరిగే ఆస్కారం ఉంది. **మీనం** : వృత్తి పరమైన సమా వేశాలకు అను కూలం. లక్ష్యసాధనకు మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. న్యాయ, బోధన కళారంగాలవారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. రుణయత్నాల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కుంటారు.

# సంకీర్తన

## శుభ ఫలితాలనిచ్చే సుబ్రమణ్యస్వామి



ఒకే శరీరంలో ఆరుముఖాలు పన్నెండు చేతులు గల కార్తికేయునికి సహాయకులుగా పార్వతిదేవి నూపురం నుంచి తొమ్మిది మంది వీరులు జనించారు. వీరబాహు, వీరకేసరి, వీర మహేంద్ర, వీర మహేశ్వర, వీర పురంధర, వీర రాక్షస, వీర మార్తాండ, వీరాంతక, వీర ధీర అని వారిని పిల్వడం జరుగుతోంది. విష్ణు ఆదేశం మేరకు శివుడు ఆ బాలుని నుంచి ప్రణవోపదేశం పొందాడు. ఆ కారణంగా సుబ్రహ్మణ్యేశ్వరుడికి, శివగురు, స్వామానాథ, దేశిక అనే పేర్లు వచ్చాయి. కుమారస్వామి ఇంద్రుని కుమార్తె అయిన దేవయానిని, శివమూర్తి కుమార్తె వల్లీదేవిని వివాహమాడాడు. అలాగే ఆ స్వామి నెమలిన తన వాహనంగానూ, కోడి పుంజును తన ధ్వజంగానూ చేసుకున్నాడు. ఆ కారణంగా స్వామి శిఖివాహనుడు, కుక్కుట ధ్వజుడయ్యాడు. సుబ్రమహ్మణ్యేశ్వరుడి ధ్వజమందు కోడి పుంజు ఉంటుంది. కో అనే ధ్వని ప్రణవమును సూచిస్తుంది. జ్ఞాన భానూదయము నకు ధ్వని సంకేతం. అలాగే స్వామి వాహనమైన నెమలి పురివిప్పి నర్తించునపుడు ఓంకార రూపంలో ఉంటుంది. ఆ కారణంగా స్వామిని ప్రణవ స్వరూపుడిగా చెబుతారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సేవించే సమయంలో ఉరగేశ్వ రాయనమః మహోరణాయనమః అని కీర్తించడం జరుగుతోంది. వల్లీదేవి స్వరూపంలో ఉన్నదని, స్వామి కూడా సర్ప రూపంలో ఉంటాడని పురాణాల ద్వారా అవగతమవుతోంది.తెలుగు రాష్ట్రాలలో సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపు కుంటారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఈ పర్వదినం రోజున స్వామికి ఘనంగా పూజలు నిర్వహిస్తారు. సుబ్రహ్మణ్య షష్టిరోజున వేకువజామునే నిద్రలేచి తలంటు స్నానం చేస్తారు. అనంతరం సుబ్రహ్మ ణ్యేశ్వరునికి సమర్పించడానికి చిలీ (నువ్వులు, బెల్లంతో కలగలిపినది) తయారుచేసి, కొబ్బరికాయలు, అరటిపళ్ళు, పాలు, కోడిగుడ్లతో బయలుదేరుతారు. సుబ్రహ్మణ్యే శ్వరుడు సర్పాకారుడు కావడం వల్ల సమీప ప్రాంతాలలో ఉన్న పుట్టలకు చేరుకుని పుట్టను శుద్ధిచేసి, పసుపు, కుంకుమ బొట్లు, అందమైన ముగ్గులతో అలంకరిస్తారు. అనంతరం, పాలు కోడి గుడ్లను పుట్టలలోవేసి, ప్రసాదాలను, కొబ్బరి కాయలను నివేదిస్తారు. స్వామిని భక్తితో పూజిస్తూ, భజన గీతాలు, భక్తి పాటలతో కీర్తిస్తారు. అనంతరం పుట్ట మన్నును తమ చెవులకు రాసుకుంటారు. అలా చేయడంవల్ల తమకు చెవికి సంబం ధించిన వ్యాధులు దరిచేరవని నమ్ముతారు.అలాగే మహిళా భక్తులు, పుట్టలో పాలుపోసి, పుట్ట చుట్టూ భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణలు చేస్తారు. సంతాన ప్రాప్తికోసం స్వామిని మనసావాచా ఆరాధిస్తారు. పిల్లలు, స్వామికి ప్రణామాలు అర్పించి మందుగుండు సామాను కాలుస్తారు. అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే సుబ్రహ్మణ్య ఆరాధన శక్తిని, ఐశ్వర్య మహద్భాగ్యాలను కల్గిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఆ సుబ్రహ్మణ్యే శ్వరుని అపార కృపా రసామృతం అందరిమీదా వెల్లివిరియాలని మనసావాచా అందరూ పూజిస్తారు. శివపార్వతుల తనయుడైన కుమారస్వామి గంగాదేవి గర్భంలో పెరిగాడు. ఆమె భరించ లేకపోవడంతో, ఆ శిశువు రెల్లుపొదల్లో జారిపడింది. ఆ శిశువును కృత్తికా దేవతలు ఆరుగురు స్తన్యమిచ్చి పెంచారు. జారిపడినందున ఆ శిశువునకు స్కందుడని, రెల్లుగడ్డిలో ఆవిర్భవించడంతో శరవణుడని, కృత్తికా దేవతలు పెంచడంతో కార్తికేయుడని కుమారస్వామి అని పిలు స్తారు. ఇక సుబ్రహ్మ ణ్యునికి ఉన్న ఆరుముఖాలకు ప్రత్యేకతలు ఉన్నాయి. మయూర వాహనాన్ని అధిరోహించి కేళీ విలాసాన్ని ప్రదర్శించే ముఖం, పరమేశ్వరునితో జ్ఞానచర్చలు జరిపి ముఖం, శూరుడనే రాక్షసుని వదించిన స్వరూపానికి ఉన్న ముఖం, శరణు కోరిన వారిని సంరక్షించే ముఖం, శూలాయుధ పాణియై వీరుడిగా ప్రస్ఫుటమయ్యే ముఖం, లౌకిక సంపదల్ని అందించే ముఖం ఇలా ఆరు ముఖాల స్వామిగా ఆనందదాయ కుడిగా స్వామి కరుణామయుడిగా భక్తులచే నీరాజనాలు అందు కుంటున్నాడు. అందుచేత ఆషాడ మాస శుక్లపక్ష పంచమి, షష్టి పుణ్యదినాల్లో భక్తులు స్వామిని విశేషంగా సేవిస్తారు. వీటిని స్కందపంచమి, కుమార షష్టి పర్వదినాలు జరుపుకుంటారు. స్కంద పంచమి, షష్టి రోజుల్లో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే సకల సంపదలు, సుఖవంతమైన జీవితం చేకూరుతుందని పురో హితులు చెబుతున్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# రాష్ట్రంలోనే ప్రప్రధమంగా విశాఖ జిల్లాలోని సంచలనం

## - గంజాయి స్మగ్లర్ల అరెస్టులు, ఆస్తులకు అటాచ్‌మెంట్

## - నర్సీపట్నం ఏఎస్పీ ఐశ్వర్యరస్తోగి



గంజాయి స్మగ్లర్లు వుడి బాబ్జి, గిసింగ్‌ప్రేమ్ బహదూర్



ఆస్తులను అటాచ్‌మెంట్ చేసినట్లు కాంపిటెంట్ అథారిటి విడుదల చేసిన ఆర్డరును చూపుతున్న ఏఎస్పీ ఐశ్వర్యరస్తోగి

నర్సీపట్నం : ఇద్దరు గంజాయి స్మగ్లర్లను అరెస్టు చేసి వారి ఆస్తులను అటాచ్‌మెంట్ చేయడం రాష్ట్రంలోనే ప్రథమమని విశాఖజిల్లా నర్సీపట్నం ఏఎస్పీ ఐశ్వర్యరస్తోగి వెల్లడించారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తకోట పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నెంబరు 53/17లో ముద్దాయిల అన్నారు. ఇతను గంజాయి వ్యాపారం ద్వారా అక్రమంగా సంపాదించిన 234 గ్రాములు బంగారం, రూ.40వేల నగదు, అనకాపల్లి వద్ద కొత్తూరు నర్సింగరావుపేట లో ఉన్న భవనం, ఒక హోండా యాక్టివా, బ్యాంకు ఖాతాను సీజ్ చేయడం జరిగిందన్నారు. రోలుగుంట పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నెంబరు 76/17 గిసింగ్‌ప్రేమ్ బహదూర్ గంజాయి కేసులో ముద్దాయి అన్నారు. ఇతను వాస్తవానికి నేపాల్ నివాసి అన్నారు. గత కొన్నేళ్లుగా విశాఖపట్నంలోని సింహాచలం వద్ద స్థిరపడ్డారన్నారు. ఇతనికి సంబంధించి రావికమతం మండల కేంద్రంలోని సర్వే నెంబరు 6-3ఎలో 50 సెంట్లు భూమిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ భూమి విలువ మార్కెట్‌లో రూ.30లక్షల పైనే ఉంటుందన్నారు. ఇతనికి సంబంధించి మారుతి స్విఫ్ట్‌డిజేర్ సీజ్ చేయడం జరిగిందన్నారు. వీరికి సంబంధించిన ఆస్తులను సీజ్ చేయడానికి రెండు నెలల కాలం ముందే చెన్నైలో గల కాంపిటెంట్ అథారిటి, అడ్మినిస్ట్రేటర్, ఉత్సవ్, టీనగర్, చెన్నై మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ డిపార్టుమెంట్ ఆఫ్ రెవెన్యూ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు తదుపరి చర్యల నిమిత్తం కేసును అప్పగించడం జరిగిందన్నారు. గంజాయి నిందితులు సంపాదించిన మొత్తం తిరిగి ప్రభుత్వానికే చెందే విధంగా రాష్ట్రంలోనే విశాఖజిల్లాలో నర్సీపట్నం సబ్ డివిజన్‌లో కొత్తకోట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.కోటేశ్వరరావు పరిధిలోని రెండు కేసులను తీసుకోవడం జరిగిందన్నారు. సిఐ కోటేశ్వరరావును అభినందించారు. ఇప్పటికి జిల్లాలో ఏజెన్సీ ప్రాంతంలో సుమారు 10వేల ఎకరాల్లో గంజాయిని ధ్వంసంచేయడం జరిగిందన్నారు. గంజాయి మూలాలను ఏరి పారేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడుం బిగించాయన్నారు. అందులో భాగంగానే క్షేత్రస్థాయిలో అన్ని రకాల మార్గాలను మూసివేస్తున్నామని గంజాయిని కూకటివేళ్లతో పెకలించేందుకు చర్యలు చేపడుతున్నామని ఆయన అన్నారు. సంవత్సరం వరకు ఇద్దరు ముద్దాయిలకు బెయిల్ రాకుండా చేశామన్నారు. అరెస్టు అయిన రోజు నుండి ఆరు సంవత్సరాల ముందు వీరి బంధువులు, బినామీలు కొనుగోలు చేసిన ఆస్తులన్ని పరిగణలోనికి తీసుకొని సీజ్ చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన ప్రకటించారు.

# చౌక దుఖాణాల్లో కానరాని కిరోసిన్

## లభోధిభో మంటున్న లబ్ధిదారులు

పరవాడ: నెల ప్రారంభమైతే చౌక ధరల దుకాణాల వద్ద సరుకుల కోసం ప్రజలు భారులు తీయడం కనిపిస్తుంది. ఆరోజుకి పనికి వెళ్ళకపోయిన పర్వాలేదు. సరుకులు అందితే చాలు అనే నిరుపేద ప్రజలు ఎందరో ఉన్నారు. అలాంటిది క్రమక్రమంగా రేషన్ సరుకులను ఒక్కొక్కటిని దూరం చేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతినెల ప్రజలకు రేషన్ కార్డుపై ఇస్తున్న కిరోసిన్ కోటా రాకపోవడంతో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ఇళ్ళు చీకట్లోనే మగ్గుతున్నాయి. కిరోసిన్ రహిత రాష్ట్రం పేరుతో వున్న కిరోసిన్ కోటానూ తీయించి ప్రతీఒక్కరు గ్యాస్ కనెక్షన్ తీసుకునే విధంగా చర్యలు చేపట్టిన ప్రభుత్వం ఎక్కడా ఆ విధానాన్ని అందుకోలేకపోతుంది. దీంతో కిరోసిన్ స్టావ్‌లు మూలనపడ్డాయి. సుమారు మూడునెలలుగా కిరోసిన్ ఇవ్వక పోవడముతో కార్డుదారులు ఇబ్బంది పడుతున్నారు. చాలామంది రేషన్ దుకాణాలపైనే అధారపడి జీవనం సాగిస్తుండగా ఇప్పటికే చౌకధరల దుకాణాల్లో ఏ నెల, ఏ సరుకు సరఫరా చేస్తారో తెలియక లబ్ధిదారులు లభోధిబో మంటున్నారు. నితావసర సరుకులు ఒక్కొక్కటి మాయం కావడంతో ప్రజలు అందోళన వ్యక్తము చేస్తున్నారు.

# నేడు రచ్చబండ కార్యక్రమం

మాధవధార : వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన రచ్చబండ కార్యక్రమం ఈ నెల 11 తేదిన మధ్యాహ్నం 3:30 గంటలకు 39వ వార్డు కెఎస్‌ఆర్ వేలి ఎదురుగా ఉన్న అంబేడ్కర్‌కాలనీ ప్రారంభం అవుతుందని ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్తలు సనపల చంద్రమౌళి, సత్తిరామకృష్ణరెడ్డి, పసుపులేటి ఉషాకిరణ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయ్యాలని కోరారు.

## సనపల వరప్రసాద్‌కు

# ఘన సత్కారం



సనపల వరప్రసాద్‌ను సత్కరిస్తున్న సభ్యులు

మాధవధార : నగర తెలుగు యువత ఉపాధ్యాక్షులుగా నియమితులైన సనపల వరప్రసాద్‌కు ఆయన స్వగృహం నందు మాధవధార కళింగయూత్ వెల్ఫేర్ అసోషియేసన్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శి సనపల నరేంద్ర, సనపల శ్రీకాంత్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకిరించాలని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు సనపల భానుప్రకాశ్, సహయ కార్యదర్శి నంభాళ్ళ ఈశ్వరరావు, కోశాధికారి సనపల హరిబాబు, కార్యవర్గ సభ్యులు అన్నెపు రవికుమార్, గొల్లపల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గౌరీ పరమేశ్వరుల నిమజ్జనం

మాకవరపాలెం : మండంలోని నారాయణరాజుపేటలో శనివారం గౌరీ పరమేశ్వరుల నిమజ్జనోత్సవం నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. ఈ సందర్భంఆ కోలాటం, తప్పెడగుళ్ళు, సన్నాయి మేళం, తోడపెద్దు సంబరం కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. రాత్రికి అన్నసమారాధాన కూడా చేపడతామని, భక్తులు హాజరై గౌరీ పరమేశ్వరులను దర్శించుకోవాలని కోరింది.

## గాజువాకలో

# వైకాపా కార్యాలయం ప్రారంభం

## -ప్రజా సంకల్పయాత్రకు ప్రజలు నీరాజనాలు

## -జిల్లా వైకాపా అధ్యక్షులు గుడివాడ అమర్





గాజువాక: రాష్ట్ర వైకాపా అధ్యక్షులు వైయస్ జగన్ తల పెట్టిని ప్రజా సంకల్ప యాత్రకు ప్రజలు నీరాజనాలు పడుతున్నారని, సంకల్పయాత్రతో టీడీపి చరిత్ర గల్లంతవడం ఖాయమని విశాఖ జిల్లా వైకాపా అధ్యక్షు గుడివాడ అమర్ పేర్కొన్నారు. శుక్రవారం చినగంట్యాడ ఆర్‌కె ఆసుపత్రి సమీపంలో నియోజక వర్గ సమన్వయ కర్త తిప్పల నాగిరెడ్డి ఆద్వర్యంలో నియోజకవర్గ వైకాపా కార్యాలయం ప్రారంభమైయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమర్ పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంఓ ఆయన మాట్లాడుతూ జగన్ అసెంబ్లీకి వెళ్ళకుండా జనం వద్దకే వెళ్ళాలని నిర్ణయించి ఇడుపుల పాయ నుంచి ఇచ్చాపురం వరకు ప్రజా సంకల్పయాత్రను నిర్వహించతలపెట్టారని అన్నారు. ప్రజా సమస్యలను తెలిసుకునేందుకే ఈ సంకల్పయాత్ర ముఖ్యోద్దేశ్యమని అన్నారు. ఈ యాత్రతో టీడీపి శ్రేణులు భయాందోళనకు గురవుతున్నారని ఏద్దేవ చేసారు. అమలు కాని హామీలతో గద్దెనెక్కిన తెదేపాకు ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని జోష్యం చెప్పారు. కేంద్రంలోని భాజపా, రాష్ట్రంలోని తెదేపా పాలనతో ప్రజలు విసిగి పోయారని, బ్రతకలేని పరిష్ఠితి నెలకొందని విమర్శించారు. తెదేపా అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు సూచించారు. గాజువాక నియోజకవర్గ వైకాపా బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. పార్టీ ప్రతిష్టతకు కృషి చేస్తున్న తిప్పల నాగిరెడ్డి గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలని, తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. అనంతరం తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఎక్కువ సమయాన్ని కేటాయిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మాజీ ఎమ్మెల్యేలు ధర్మశ్రీ, సత్తి రామకృష్ణరెడ్డి, గొల్ల బాబురావు, నాయకులు దీవాకర్, ఫరూకీ, ఉషాకిరణ్, రామ్మో హన్‌రెడ్డి, గొంతిన గౌరి, శ్రీదేవి, వర్మ, పూర్ణానందశర్మ, కొండా రాజీవ్, కోలాగురువులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 24న తంత్రం చిత్రం విడుదల

విశాఖపట్నం: బృంద గోపాల క్రియేషన్స్ పతాకంపై ఆబోతుల అనూరాధ నిర్మాతగా రూపొందించిన 'తంత్రం' చిత్రాన్ని ఈ నెల 24న విడుదల చేస్తున్నట్లు దర్శకులు ఆబోతుల శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం వీజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర, తెలంగాణలో ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు చెప్పారు. మూఢ నమ్మకాల నేపధ్యంతో ఈ చిత్రాన్ని చిత్రీకరించామన్నారు. విశాఖలో పలు లొకేషన్లతో ఈ సినిమాని తీయడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో వైజాగ్ లయన్ మూర్తి, రైల్వే రామకృష్ణ, వేమూరి, బొబ్బాది అప్పారావు, వాణిశ్రీ, మాస్టర్ బృందారక, జూనియర్ నాగార్జున, సీతారాం శాస్త్రి, కృష్ణయ్య, విశ్వేశ్వరరావు, వెంకటరావు, సీతారం సత్‌పతి తదితరులు పాల్గొన్నారు.

# 12 నుంచి దూర విద్య తరగతులు

యలమంచిలి రూరల్ : బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ ద్వారా డిగ్రీ చదివే విద్యార్థులకు ఈ నెల 12 నుంచి తరగతులు నిర్వహిస్తున్నట్లు స్టడీ సెంటరు సమన్వయకర్త వి.రాజశేఖర్ తెలిపారు.డిగ్రీ మూడు సంవత్సరాల విద్యార్థులకు తరగతులు ఉంటాయన్నారు.

# మహిళల అక్రమ రవాణా అరికడదాం

## న్యాయసేవా సంస్థ కార్యదర్శి శ్రీహరి





## ఆశ వర్కర్లకు చట్టాలపై అవగాహన కార్యక్రమం

విజయనగరం : మహిళల అక్రమ రవాణాను నిరోధించడంలో ఆశ కార్యకర్తలే కీలకపాత్ర వహించాల్సి వుందని జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి ఎం.శ్రీహరి అన్నారు. న్యాయసేవ వారోత్సవాల్లో భాగంగా మహిళల అక్రమ రవాణా నిరోధంపై స్థానిక మహిళా ప్రాంగణంలో శుక్రవారం మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఒక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భగా న్యాయసేవ సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ మహిళల రక్షణకోసం రూపొందించిన పలు చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలపై హింస గర్భంతో వున్ననాటి నుండే మొదలవుతోందన్నారు. లింగ నిర్ధారణ పరీక్షల ద్వారా ఆడశిశువులను గుర్తించి గర్భస్రావం చేయించడం జరుగుతోందన్నారు. దీనిని నిరోధించేందుకు గతంలో లింగ నిర్ధారణ చట్టం రూపొందించడం జరిగిందన్నారు. పిల్లలపై లైంగిక వేధింపుల నిరోధించేందుకు పోస్కో చట్టం రూపొందిం చారని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో మహిళల అక్రమ రవాణా విస్త ృతంగా జరుగుతోందని, సినిమాల్లో అవకాశాలు ఇప్పిస్తామని, ఉద్యోగావకాశాలు కల్పిస్తామని మోసం చేసి వారిని అక్రమ రవాణాకు మళ్లిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ చట్టాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించే బాధ్యతను ఆశ కార్యకర్తలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు అభివ ృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరక్టర్ ఏ.ఇ. రాబర్ట్స్, డివిసి కౌన్సిలర్ జి.మాధవి, ప్రాంగణం మేనేజర్ నీలిమ, సోషల్ కౌన్సిలర్ రజని, అధిక సంఖ్యలో ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ సంస్కృతిని చాటి చెప్పండి

## జాతీయ బాలభవన్‌కు విశాఖబాలలు ఎంపిక

## బాల కళాకారులకు ఘనంగా సత్కారం



విశాఖపట్నం: భారతీయ సంస్కృతిని చాటి చెప్పాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.నాగేశ్వరరావు బాలలకు పిలుపునిచ్చారు. శుక్రవారం వీజెఎఫ్ వినోద వేదికలో వీసీఎస్‌పి బాలభవన్, స్కూల్ ఆఫ్ థియేటర్స్ ఆధ్వర్యంలో విశాఖ లిటిల్‌స్టార్స్ సత్కార కార్యక్రమంలో వీసీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జనశక్తితో పాటు మనదేశం సాంస్కృతిక, సాంకేతిక రంగాల్లో ఉన్నతస్థానంలో ముందుకు సాగుతుండడం అభినందనీయమన్నారు. ఎన్నో దేశాలు భారతీయ సంస్కృతిని అనుసరించి ఆయా దేశాల్లో అదే విధానాలను కొనసాగిస్తున్నాయన్నారు. విశాఖకు చెందిన పలువురు బాలబాలికలు దేశ విదేశాల్లో కళారంగంలో రాణించడం ప్రశంసనీయమన్నారు. విసిఎస్‌పి బాలభవన్ ఛైర్మన్ ప్రొఫెసర్ కె.వి.రమణ, డైరక్టర్ టి.వి.తిమ్మయ్యగాంధీలు మాట్లాడుతూ విశాఖజిల్లాకు చెందిన బాల కళాకారులు, మేధావులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి వేదికలపై ప్రతిభను కనబర్చేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా విశాఖలో సాంస్కృతిక ప్రగతికి తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. నవంబర్ 14నుంచి న్యూఢిల్లీ నేషనల్ బాలభవన్ ఆధ్వర్యంలో జరిగే జాతీయ బాలల సాంస్కృతికోత్సవంలో పాల్గొంటున్న బాల కళాకారులు రిషిక, చైతన్య, లిఖిత, యామినిదేవి, సుమంత్, మీనా, పవన్‌సందీప్‌లను అతిథులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.వి.భాస్కరరావు, ఆడారి కిషోర్‌కుమార్, ఎస్.దుర్గారావు, నాగరాజు పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.



అరుదైన శస్త్ర చికిత్స చేసిన కెజిహెచ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.అర్జునరావు, న్యూరోసర్జన్ హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ కె.సత్యవరప్రసాద్, గైనకాలజీ ప్రొఫెసర్ డా.కె.పద్మలీల, కార్డిఓ థోరాసిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కె.సాగర్ బాబులను కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ టిఎన్‌టియుసి అనుబంధసంస్థ గౌరవ అధ్యక్షులు, 21వవార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రమణలు, యర్రబిల్లి ప్రభాకరరావు, ఆంధ్రవైద్య కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌రావు, ఆర్ఎంఓ శాస్త్రీ, ఆర్ఎంఓ సాధన తదితరులు ఘనంగా సత్కారం చేశారు.

# రేషన్ డిపోల ఎత్తివేతపై ఆందోళన





నర్సీపట్నం : రేషన్ డిపోలు ఎత్తివేయాలనే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఆందోళన చేపట్టారు. పెదబొడ్డేపల్లి మార్కెట్ యార్డులో గల సివిల్ సప్లై గొడౌన్‌ల వద్ద కళాసీలతో కలిసి వీరు ఈ ఆందోళన చేపట్టారు. ఇప్పటికే కిరోసిన్, పప్పు వంటివి సప్లై నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో రేషన్ డిపోలన్ని తీసివేసి నగదు బదిలీ పథకంతో పేదల పొట్ట కొట్టనున్నారని వారు ఆవేదన చెందారు. భవిష్యత్‌లో మరింత ఆందోళన చేసి కార్యక్రమాన్ని ఆపుతామన్నారు. కార్యక్రమంలో సత్తిబాబు, గౌరి, సూర్యప్రభ, కళాసీలు పాల్గొన్నారు.

**డాక్యుమెంట్స్ పడిపోయినవి**

సచ్చి నరసింహం అను నేను 02-11-2017న కోర్టు నుండి ఇంటికి వస్తుండగా మద్దిలపాలెం, పిఠాపురం కాలనీ ఏరియాలో నాయొక్క డాక్యుమెంట్స్ పడిపోయినవి.
Document No.2131
Survey No.245/3
ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయవలెను.

సచ్చి సింహాచలం
S/o. లేటు S.నరసింహులు
మారికవలస,
విశాఖపట్నం.
సెల్ నెంబర్ : 8919723876

మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

**E.P 89/2016 IN O.S 150/2013**

బిట్వీన్
S.V.V. సత్యనారాయణ ఎలియాస్ బాబి ...DHR
అండ్
తాటికొండ వెంకట కామేశ్వరరావు ఎలియాస్ కామేశ్‌గుప్తా మరియొకరు ... JDrs

ఆర్డర్ 21 రూల్ 34 సిపిసి నోటీసు

టు
1) తాటికొండ వెంకట కామేశ్వరరావు ఎలియాస్ కామేశ్ గుప్తా S/o.రాజేశ్వరరావు, హిందూ, వయసు 35 సం॥లు, వ్యాపారం, D.No.13-13-15(1), చింతావారి వీధి, వాణి రేడియో హోం ప్రక్కన, అనకాపల్లి.
2) తాటికొండ వెంకట విజయలక్ష్మి, W/o. వెంకట కామేశ్వరరావు ఎలియాస్ కామేశ్‌గుప్తా -డిటో-

పై నెంబరు EP లో మీరు నోటీసులు అందుకోనందున పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం 29-11-2017తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా లాయరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై నెంబరు EP తీర్మానించబడును.

A.S.V.Prasad
Advocate,
Anakapalli.

మహారాజశ్రీ అనకాపల్లి ప్రి॥ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

**EP 95/2009 OS 143/2005**

Between : కాలేపు వరహ నరసింహమూర్తి ...DHR
And : G.M.M.S లీలాదేవి ...JDR

JDR :
G.M.M.S లీలాదేవి W/o. మోపాడ ముసలినాయుడు
వయస్సు 48 సం॥, హిందూ, Staff Nurse,
K.G.H, D.No.50-92-101, శాంతిపురం,
విశాఖపట్నం.

JDR కు 54 నోటీసు

పై నెంబరు అమలులో DHR అమలు బాకీ నిమిత్తం అమలు దాఖలు చేసియున్నారు. సదరు అమలులో JDRకు అర్డరు 21 Rule 54 నోటీసు జారీ చేసే నిమిత్తం తే 16-11-2017దీని సదరు JDR కోర్టుకు హాజరు అయ్యి తమకు ఏమైన ఆక్షేపణలున్నచో తెలుపుకొనవలెను. లేనియెడల వారి పరోక్ష మందు తీర్మానించడమగును.

అనకాపల్లి }
తే 31-10-17}

శ్రీ V.S.S.R.B. శ్రీనివాస్
DHR తరపున అడ్వకేటు

BEFORE THE HONOURABLE EPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM

**Dispute.No.80 /2017**

BETWEEN:
M/s.Kapil Chits (Kosta)Pvt.Ltd,
Narsipatnam Branch,Visakhapatnam ...Disputant
AND
Sri.S.Nooka Raju &Others ...Opponents
OP6: Kankipati Mohanrao adal, S/o.Guruvanna adal, Hindu, Aged 55 years, R/o.Turumamidi (Village),L.K.eta , G.K.Veedhi (Mandal),Visakhapatnam (District).
OP8: Ruttala ydiyya Naidu,S/o.Kannayya Naidu, Hindu, Aged 41 years, M/s.KapilChits(Kosta)vt.Ltd., D.No.9-37-200/A, Beside S.B.I.Main Road, Narsipatnam,Visakhapatnam (Dist).

NOTICE

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs,and the Honourable Court order notice to you through this public tion.Hence you are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on 23-11-2017 at 10.30 A.M in default of your appereance on that day the Dispute will be heard and determined in yourabsence.
Adjournment Date :23-11-2017

Sri.A.VENKATESWARA RAO,
& Sri.P.RATNA KUMARI,
ADVOCATES,
VISAKHAPATNAM.

## ప్రభుత్వడిగ్రీ కళాశాలలో
## వనం మనం కార్యక్రమంలో వన సమారాధన వ్రతం



భీమునిపట్నం : భీమునిపట్నం ప్రభుత్వడిగ్రీ కళాశాలలో వనం మనం కార్యక్రమంలో బాగంగా వన సమారాదన కార్యక్రమం జరిగింది జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అదికారులు డా. హరిప్రసాద్, వాసుదేవరావు ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులచే రావిచెట్టు వేపచెట్టు సమక్షంలో లక్ష్మీనారాయణ వ్రతం జరిపించారు. 25 మంది విద్యార్థులు పాల్గొని వన సమారాదన వ్రతం గావించారు. ఈ సందర్బంగా డా. హరిప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి వ్రతాలు అచరించడం వలన ప్రకృతిలో మనిషికున్న చిరకాల అనుబంధాన్ని మరింతగా పటిష్టం చేసుకోవడం మరియు చెట్టులను దేవతలను పూజిండం వలన వాతవరణం సమతుల్యతను కాపాడుకోవచ్చని మారుతి పంతులు ఆద్వర్యంలో సామూహిక వన సమారాదన వ్రతం జరిపించారు.

ఈ కార్యక్రమంలో పుష్పవల్లి, రామారావు , రాజేశ్వరరావు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

# సరైన వైద్యం అందక ఆశ్రమ విద్యార్థిని మృతి

అనంతగిరి : మండలకేంద్రంలో ఉన్న ఆశ్రమ పాఠశాలలో 9 వతరగతి చదువుచున్న విద్యార్థిని అనారోగ్యంతో గురువారం మృతిచెందింది మండలంలోని లుంగపర్తి పంచాయతీ చీడివలస గ్రామానికి చెందిన పుట్టబోయిన శింహాచలం ఈపాఠశాలలో 9 వ తరగతి చదువుతుంది అక్టోబరు 24నుంచి ఆమెజ్వరంతో బాదపడుతుండటంతో పాఠశాల సిబ్బంది అనంతగిరి ప్రాదమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెల్లారు అయితే అక్కడ ఎటువంటి రక్తపరీక్షలు చేయకుండా జ్వరానకి మందులిచ్చి పంపించేసారు. మందులు వాడుతున్నా సుమారు 15 రోజులుగా జ్వరం తగ్గకపోవడంతో రెండు రోజుల క్రితం శింహాచలం తల్లి తండ్రులకు కబురుచేసి వారితో పంపించారు పరిస్థితి విషమించడంతో గురువారం శింహాచలం మృతి చెందింది.

**బాద్యులపై చర్యలు తీసుకోవాలి**

సరైన వైద్యం అందక పోవడంవల్ల శింహాచలం మృతి చెందిందని ఆమె ఆరోగ్యం పై నిర్లక్ష్యం వహించిన సంబందిత అధికారులు పై చర్యలు పై చర్యలు తీసుకోవాలని అనంతగిరి ఎమ్పిటీసి దీసరి గంగరాజు. గిరిజన సంఘం నాయకులు. మొసియా. నాగులు డిమాండ్ చేసారు ఉపాద్యాయులు పట్టించుకోకపోవడం వలనే విద్యార్థిని మృతిచెందిందిందని అందు వలన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని బాదిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు

## 2017 సంవత్సరపు రెప్యూడ్
## ఆర్థిక ఫలితాలను ప్రకటించిన ఇండియన్ బ్యాంక్




విశాఖపట్నం : ఇండియన్ బ్యాంక్ 2017 సెప్టెంబర్‌కు ముగిసిన త్రైమాసిక / అర్థ సంవత్సరపు ముగింపు ఫైనాన్షియల్ ఫలితాలను ఇండియన్ బ్యాంక్ ఎండి మరియు సిఇఒ కిషోర్‌కారత్ ప్రకటించారు. క్రిత సంవత్సరం 712.5 కోట్ల నికర లాభంకాగా 2017లో 832.95 కోట్లుగా రిజిస్టర్ కాబడినది.

2016-17 అర్థ సంవత్సరపు ఆపరేటింగ్ ప్రాఫిట్ రూ. 1909.39 కోట్లు కాగా ఈ అర్థ సంవత్సరపు ఆపరేటింగ్ ప్రాఫిట్ రూ. 2628 కోట్లుగా ఉన్నది.

2016 సెప్టెంబర్ నాటికి నమోదైన గ్రాస్ అడ్వాన్స్‌స్ 7.28 శాతం కాగా ఈ సంవత్సరం 6.67గా నమోదైనది. ఈ కార్యక్రమంలో ఎ.ఎస్. రాజీవ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎంకె భట్టాచార్య, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.ఎ. కృష్ణన్, జిఎం/సిఎఫ్ఒ, జనరల్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్‌లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి మల్లాడి

యానాం : సావిత్రినగర్ నుండి కనకాలపేట వరకు కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రం కనకాలపేటలోని ప్రజాపనుల శాఖ చేపట్టిన రూ. 15 కోట్ల 50 లక్షల వ్యయంతో బిటి రోడ్డు పనులను, ఆయన ప్రారంభించారు. సుమారు 16 కిమీటర్ల పొడువునా రోడ్డు వెడల్పు బిటి రోడ్డు పనులు, గత నెలలోని చేపట్టగా త్వరతగతిన పూర్తిచేసిన భాగాలను ఆయన ప్రారంభించారు. మిగిలిన వాటిని వేగంగా పూర్తిచేయాలని అధికారులను అదేశించారు. పుదుచ్చేరి నుండి సాయంత్రం యానాం చేరుకొన్న మంత్రి మల్లాడి నేరుగా అభివృద్ధి పనుల ప్రాంతాలకు చేరుకొని పనులు పరిశీలించారు. ఐలాండ్ భూములో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈయన వెంట ప్రజా పనుల శాఖ ఇఇ ఆర్ శేఖరన్, ఎఇ మేడిశెట్టి శ్రీనివాసు, ఎఇ కె. నాగరాజు, పలువురు అధికారులు, నాయకులు తదితరుల పాల్గొన్నారు.

## విద్యార్థినులకు ఏక రూప దుస్తులు పంపిణి



రావులపాలెం : రావులపాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం స్థానిక పి.ఎమ్.పి. వైద్యులు మల్లిడి గోపాలరెడ్డి విద్యార్థినులకు యూనిఫారమ్స్ పంపిణీ చేసారు. ప్రధానోపాధ్యాయులు టి. వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సుమారు 20 మందికి గోపాలరెడ్డి ఆర్థిక సహాయంతో యూనిఫారమ్స్ పంపిణీ చేసారు. గోపాలరెడ్డి మాట్లాడుతూ దాతలు అందించిన సహకారంతో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భముగా గోపాలరెడ్డిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పడాల రామకృష్ణారెడ్డి, దుళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాదిని సద్వినియోగం చేసుకోవాలి

పెద్దాపురం : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కల్పించే పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని మండల కో అప్షన్ సభ్యుడు బొడ్డు వెంకన్న అన్నారు. మండలంలో గల జి.రాగంపేట పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఉపాధి గ్రామ సభలో మాట్లాడుతూ 2018 -19కి పలు అభివృద్ధి పనులను ప్రభుత్వం మంజూరుచేయనున్నదని దానివలన కూలీల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు ఉపాధి పనులు ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు దేవళ్ళ వరప్రసాద్, సర్పంచ్ రాఘవమ్మ, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## పాడిరైతుల అభివృద్ధికి ప్రభుత్వ కృషి

పెద్దాపురం : వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా పాడిరైతుల అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు ఎ ఎం సి చైర్మన్ ముత్యాల వీరభద్రరావు (రాజబ్బాయి) అన్నారు. మండలంలోగల కొండపల్లిలో నిర్వహించిన పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. పాడిరైతులకు అన్ని విధాల సహకారాలు అందించేందుకు ఉచిత పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివిలి పశువైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవం సందర్బంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

భీమునిపట్నం : భీమునిపట్నం ఈ నెల 14 న బాలల దినోత్సవం సందర్బంగా యవ బారత్ అసోసియేషన్ ఆరోతరగతి నుంచి పదవతరగతి విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు ఈ నెల 12వ తేదీన (ఆదివారం) ఉదయం పది గంటలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు నిర్వహిస్తామని భీమిలి పరిధిలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, మునిసిపల్ హైస్కూల్‌లు ఎయిడేడ్ పాఠశాలలు, విద్యార్థులు పాల్గొనాలని యవ భారత్ అసోసి యేషన్ కన్వీనర్ సంకురుభుక్త జోగారావు తెలియజేసారు. విజేతలకు బాలల దినోత్సవంనాడు యవ భారత్ అసోసియేషన్ వ్యవస్థాపకులు గాడు ఎల్లాజీరావు అందజేస్తారని కన్వీనర్ జోగారావు తెలిపారు. ఆసక్తి కలిగిన బాలబాలికలు ఈ పోటీలలో పాల్గొన వలసిందిగా కోరారు.

## మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

తాళ్లరేవు : యానాం నుంచి అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని నీలపల్లి చెక్‌పోస్టువద్ద చెక్‌పోస్టు సిఐ లక్ష్మీతులసీ అరెస్టుచేశారు. చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహించగా కాజులూరు మండలం అర్యవటంకు చెందిన ముదుపాక సాంబయ్య అనే వ్యక్తి రెండు మద్యం సీసాలు తరలిస్తు పట్టుబడ్డాడు అతనిని అరెస్టుచేసి తాళ్లరేవు ఎక్సైజ్ కార్యాలయానికి తరలించి కేసు నమోదుచేసి కాకినాడ కోర్టుకు తరలించినట్లు సిఐ తెలిపారు.

## విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ

యానాం : పుదుచ్చేరిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో యానాం విద్యార్థులు ప్రతిభచాటారు. పుదుచ్చేరి, కారైకల్, మాహే, యానాం ప్రాంతాల నుంచి 120 మంది అత్యుత్తమ అంశాలతో లాస్‌పేటలోని నవలార్ పాఠశాలలో జరిగిన పోటీలో పాల్గొన్నారు. వీటిలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న దక్షిణభారత ప్రదర్శనకు 10 వైజ్ఞానిక అంశాలు ఎంపికచేశారు. యానాం నుంచి శారదా విద్యానికేతన్ ఎయిడెడ్ పాఠశాల విద్యార్థిని పి. భస్వప్రణీతి. ఎం. దివ్యశ్రీ ప్రదర్శించిన అంశాలు ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ వెంకటేశ్వరరావు తెలిపారు. దక్షిణ భారతస్థాయికి ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థులను గైడ్ టీచర్ కె. సురేష్‌లను పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు, పరిపాలనాధికారి దవులూరి సబ్రమణ్యేశ్వరరావు, విద్యాశాఖ అధికారి కె. సాయినాద్, శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు కె. వీరయ్య, చింతా సుబ్రమణ్యశాస్త్రి, కె. ఉమాశంకర్‌లు అభినందించారు.

## ఉత్తమ గ్రామ పంచాయితీగా రావులపాలెం



రావులపాలెం : మండలంలో ఉత్తమ పంచాయితీగా మొదటి స్థానం రావులపాలెం గ్రామ పంచాయితీకి రావడం గర్వకారణమని సర్పంచ్ పోతుమూడి విజయలక్ష్మి అన్నారు. ఉత్తమ గ్రామ పంచాయితీగా ఎన్నికవ్వడంతో విజయవాడ పంచాయితీరాజ్ & రూరల్ డవలప్‌మెంటు కమీషనరు, జిల్లా పంచాయితీ అధికారి, కాకినాడ వార్ల నుండి రూ. 1 లక్ష రూపాయల చెక్కులు ఆమె అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భముగా గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయితీగా తీర్చిదిద్దడానికి సహకరించిన గ్రామ ప్రజలు, పంచాయితీ పాలక వర్గం, ఆఫీసు సిబ్బందికి దన్యవాదములు తెలిపారు.

## గర్భిణుల ఆరోగ్యంపై అవగాహన అవసరం

పెదపూడి: గర్భిణీలు తమ ఆరోగ్యం పై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎటువంటి మానసిక శారీరక రుగ్మతలకు దూరంగా ఉండాలని మానసిక విశ్లేషకులు ఎ పి జె విను పేర్కొన్నారు రామనయ్యపేట ఇందిరకాలని అంగన్వాడీ కేంద్రంలో బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య అవగాహనా సదస్సును ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మానసిక ఆందోళనకు గురైనా, మందులు సరిగ్గా వాడకపోయినా పౌష్టికాహారం లోపం వలన శిశువు తక్కువ బరువుతో పుట్టడం లేదా నెలలు నిండా కుండానే కాన్పు వచ్చే అవకాశం ఉందన్నారు అదే విధంగా టీవీల్లో సీరియల్స్ చూడరాదన్నారు మనస్సు ఎప్పుడు ఉల్లాసంగా ఉత్సాహంగా సంతోషంగా ఉండాలన్నారు వీటికి అవసరమైన వ్యాయామాలు చేయాలని ధ్యానం చేయాలని యోగా వంటివి చేయాలని విను తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## న్యాయవాదులకు ఇచ్చిన హామిలను వెంటనే అమలుచేయాలి

### ఎపి బార్ అసోసియాషన్ సభ్యులు “ముప్పళ్ళ”




అమలాపురం : టిడిపి ప్రభుత్వం గత ఎన్నికల మేన్‌ఫోస్టోలో న్యాయవాదులకు ఇచ్చిన హామిలను వెంటనే అమలుచేయాలని ఎపి బార్ కౌన్సిల్ అసోసియాషన్ సభ్యులు ముప్పళ్ళ సుబ్బారావు డిమాండ్ చేసారు. శుక్రవారం అమలాపురం బార్ కౌన్సిల్ హాల్‌లో సమావేసం జరిగింది. అమలాపురం బార్‌కౌన్సిల్ అధ్యక్షులు మట్టపర్తి మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిధిగా హాజరైన ముప్పెళ్ళ మాట్లాడుతూ రాష్ట్ర సమైఖ్యంగా ఉండాలని 282 రోజులు కోర్టు విదులను బహిష్కరించి, అనేక ఆర్థిక ఇబ్బందులతో న్యాయవాదులు ఎదుర్కొన్న సమస్యలను గుర్తించానని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల మేన్‌ఫోస్టోలో పెట్టిన హామీలను ఈ శాసనసభ సమావేశంలో చర్చించి చట్టబద్ధత తేవాలని కోరారు. తెలంగాణా ప్రభుత్వం న్యాయవాదుల సంక్షేమానికి 100 కోట్లు నిదులను మంజూరు చేసారని అలాగే ఏపి ప్రభుత్వం 13జిల్లాల న్యాయ వాదులకు 150 కోట్లుతో కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. 80 శాతం నుండి 90 శాతం న్యాయవాదులు ఆర్థికంగా వెనుకపడి ఉన్నారని కావున ఇళ్ళ స్థలాలు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. న్యాయవాదులపై ఇటీవల పోలీసులు తప్పుడు కేసులు పెట్టి హింసించడం న్యాయ వ్యవస్థకే మచ్చ అని అన్నారు. ఈ నెల15 తేదిలోపున సమావేశంలో న్యాయవాదుల సమస్యలపై స్పందిచకపోతే ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. ఈసమావేశంలో న్యాయవాదులు జి.గోఖులకృష్ణ, బీర. ప్రసాధ్ బాబు, పివిఆర్ దొరబాబు, పి.మురళి, పట్నాయక్, గెద్దిడ వెంకటేశ్వరరావు, పి.ఎస్.ఆర్.మిత్ర, అయ్యాజి వేమ,యర్లగడ్డ రవీంద్ర, యం.డి. ఆజామ్, కుడుపూడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి వై.ఎస్.ఆర్. పార్టీ పల్లె నిద్ర, పల్లె యాత్ర కార్యక్రమం

భీమునిపట్నం : తగరపువలసలో వై.ఎస్.ఆర్. పార్టీ కార్యాలయంలో అద్యక్షులు అక్రరమాని వెంకటరావు అద్వర్యములో సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ భీమిలి, తగరపువలసలో సమస్యలు చాలా వున్నాయని ముఖ్యముగా తగరపువలస మేయన్ రోడ్‌లో ట్రాఫిక్ సమస్య వలన తగరపువలస ఆంధ్రాబాంక్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు అక్కడ నుండి రాములమ్మ థియేటర్ వరకు అలాగే సంత దగ్గర నుండి తాతా సినిమా హాల్ వరకు ట్రాఫిక్ సమస్య రణరంగంగా మారిందని ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. రైతు మార్కెట్ , ట్రాఫిక్ సమస్యల పై రైతు బజారు 2007-2008 లోనే వచ్చిందని కొంత మంది కావాలనే వెనక్కి పెట్టారని అన్నారు. వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ప్రైవేట్ మార్కెట్ వద్ద వై.సి.పి. నాయకులు ఆందోళనలు, నిరాహారదీక్షలు చేస్తామని హెచ్చరించారు. అలాగే జగనన్న ప్రజా సంకల్ప యాత్రలో బాగంగా రేపు మద్యాహ్నం 2 గంటలకు పల్లె నిద్ర, పల్లె యాత్ర కార్యక్రమం చిప్పాడ గ్రామంలో మొదలుఅవుతాదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టి కార్యదర్శి జీరు. వెంకటరెడ్డి, ,ఆర్ .ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ పాత్రికేయుడు కుర్రే గుర్రాజు మృతికి ఎపిడబ్ల్యూజెఎఫ్ సంతాపం



కాకినాడ : వార్తా సేకరణలో బాగంగా మోటార్ సైకిల్‌పై ప్రయాణం చేస్తూ కత్తి పూడి జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన సీనియర్ పాత్రికేయుడు, సాక్షి రిపోర్టర్ కుర్రే గుర్రాజు మృతికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంజేసింది. ఈమేరకు యూనియన్ రాష్ట్రకార్యదర్శి వి.నవీన్‌రాజ్, కార్యవర్గ సభ్యులు అల్లు మల్లు ఏలియా జిల్లా అధ్యక్షులు రెడ్నం సాంబశివరావు, కార్యదర్శి వై.బంగారాజులు ఒక ప్రకటన విడుదల చేసారు.విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదానికి గురై గుర్రాజు మరణించారనే వార్త తమను కలిచి వేసిందని, వారు ఆవేదన వ్యక్తంజేసారు. శంఖవరం మండలంలో గత 25 సంవత్సరాలుగా ఆంధ్రభూమి, ఆంధ్రప్రభ, ప్రజాశక్తి, వెలుగు, సాక్షి దినపత్రిక పత్రిక ప్రారంభమైనప్పటి నుండి దానిలోనే కొనసాగుతూ వస్తున్నారని వారు తెలియజేసారు. నిరాడంబరుడు, నిగర్విగా పేరు తెచ్చుకున్న సీనియర్ పాత్రికేయుడు గుర్రాజు మృతితో జిల్లాలో నిబద్ధత గల మరో పాత్రికేయుని జిల్లా కోల్పోయిందని వారు వ్యాఖ్యానించారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

తాళ్లరేవు : గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వం ధ్యేయమని ప్రభుత్వం అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని ప్రతిఒక్కరూ ప్రయోజకలు కావాలని ఎంపిడిఒ సిహెచ్ చినబాబు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో కౌన్సిల్ గోదావరి కేంద్రం ఆధ్వర్యంలో ఉపాధీ వృతి నైపుణ్యంపై అవగాహన కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీఎస్టీ, బిసి, కాపు, మైనారిటీ కార్పొరేషన్‌ల ద్వారా రుణాలు పొందేవారు జూన్ జూలై నెలలో కౌసెల్ గోదావరి వెబ్‌సైట్ ప్రారంభం అవుతుందన్నారు. ఆ సమయాల్లో ప్రతి అభ్యర్థి తమ పేర్లను అన్‌లైన్‌లో నమోదుచేయించుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ. లక్ష రాయితీ రుణంతో వ్యాపారాన్ని అభివృద్ధిచేసుకోవాలన్నారు. 20 రకాల వృత్తి నైపుణ్యానికి సంబంధించిన శిక్షణతో ఉపాథి కలిగే అవకాశాలను వివరించారు. ఉపాశధి కోసం శిక్షణపొందే అభ్యర్థులకు వారం రోజుల నుండి మూడునెలల వరకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణలో పొందే దృవీకరణ పత్రం ఉద్యోగ అర్హతగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం శిక్షణకోసం నిరుద్యో గయువత తమ పేర్లను నమోదుచేసుకున్నారు.

## నేడే తాపీ కార్మికుల వన సమారాధన

యానాం : కార్తిక పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సిర్డిసాయి మేషన్ వర్కర్స్ యూనియన్ (తాపీ కార్మికులు) కార్తిక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు యూనియన్ అధ్యక్షులు కర్రా చిన్ని సుబ్రమణ్యం తెలిపారు. కార్తిక పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతియేటా వన సమారాధన నిర్వహించాలని కార్మికులు నిర్ణయించారని స్థానిక రాజీవ్‌గాంధీ బీచ్ ఎన్ఇసి జెట్టి వద్ద కార్తిక వనసమారాదన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అసంఘటిత కార్మిక శాఖ నుండి కార్మికులకు కూపన్‌లు, చెక్కులు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు, పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావులు ముఖ్య అతిధులుగా విచ్చేసి పంపిణీచేస్తారన్నారు.

ఈ మేరకు సంఘం తరుఫున ఆహ్వానించామన్నారు. అలాగే మున్సిపల్ కమీషనర్ డి. గౌరీ సరోజిని, ఎస్‌పి నితిన్‌గోహల్, పలువురు ప్రముఖులను ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికుల అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# చిత్రభాను



## ఒక్కడు మిగిలాడు రివ్యూ

వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ వెండితెరపై తనదైన ముద్రవేసిన యువ కథానాయకుడు మంచుమనోజ్. 'శౌర్య', 'అటాక్', ఆ కోవలోవే. ఈ ఏడాది 'గుంటూరోడు' చిత్రంతో ఆకట్టుకున్నారు. పాత్రకోసం ఎంతటి సాహసమైనా చేసే మనోజ్.. పలు చిత్రాల్లో డూప్ లేకుండా ఫైట్స్ కూడా చేశారు. ఆయన కథానాయకుడిగా ద్విపాత్రాభినయం చేసిన చిత్రం 'ఒక్కడు మిగిలాడు'. 1990ల్లో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా దర్శకుడు అజయ్ ఆండ్రూస్ ఈ చిత్రాన్ని మలిచారు. ముఖ్యంగా ఎల్.టి.టి.ఈ. నేత ప్రభాకరన్ సూర్తితోనే ఇందులో పీటర్ పాత్రను తీర్చిదిద్దారు. మరి రెండు పాత్రల్లో మనోజ్ ఏవిధంగా ఆకట్టుకున్నారు? కమర్షియల్ హంగులకు దూరంగా గాఢమైన భావోద్వేగాలతో తెరకెక్కిన ఈ చిత్రం ఎలా ఉంది?

కథేంటంటే: సూర్య(మంచు మనోజ్) విద్యార్థి. అతనో శరణార్థి. అతని కాలనీలో ఉండే ముగ్గురు అమ్మాయిలు ఆత్మహత్య చేసుకుంటారు. వారిది ఆత్మహత్య కాదనీ, ఆ హత్యల వెనక మినిస్టర్ ఇద్దరు కొడుకుల హస్తం ఉందని తెలుస్తుంది. ఈ దుర్మార్గాన్ని ప్రపంచానికి తెలియజెప్పాలని పోరాటం ప్రారంభిస్తాడు సూర్య. అతనిపై గంజాయి స్మగ్లర్ ముద్రవేసి అరెస్టు చేయిస్తారు. ఈ నేపథ్యంలో సూర్య పోలీసుల చెర నుంచి బయటపడ్డాడా? లేదా? అమ్మాయిలపై జరిగిన అరాచకానికి బదులు తీర్చుకున్నాడా? సూర్యకీ, శ్రీలంకలో ఉన్న పీటర్‌కు ఉన్న సంబంధం ఏంటి? అనేది 'ఒక్కడు మిగిలాడు'.

ఎలా ఉందంటే: దేశ విభజన సమయంలో తమిళనాడు నుంచి శ్రీలంకకు వలసపోయిన శరణార్థులు తమ జాతి మనుగడ కోసం ఎలా పోరాటం సాగించారన్న కథను తీసుకొని 'ఒక్కడు మిగిలాడు'ను తీర్చిదిద్దారు. 2017లో జరిగిన కథకు పాతికేళ్ల క్రితం శ్రీలంకలో జరిగిన ఉద్యమానికి ముడిపెట్టిన విధానం బాగుంది. శరణార్థుల చరిత్ర మరీ ముఖ్యంగా ఎల్‌టీటీఈ అంశంపై అవగాహన ఉన్నవాళ్లు ఈ కథకు త్వరగా కనెక్ట్ అవుతారు. ఫ్లాష్ బ్యాక్‌లో సాగే యుద్ధ సన్నివేశాలు ఈ కథకు బలం. విశ్రాంతికి 20 నిమిషాల ముందు పీటర్(మనోజ్) పాత్ర కథలో ప్రవేశిస్తుంది. పీటర్ ఉన్నంతవరకూ ఈ సినిమా ఓ ఎమోషనల్ రైడ్‌గా సాగుతుంది. శ్రీలంకలోని శరణార్థుల కష్టాలు, వారి కన్నీటి గాథ, పౌరసత్వం కోసం వారు చేసే ప్రయత్నాలు తదితర అంశాలను దర్శకుడు చక్కగా మలుచుకున్నాడు. ద్వితీయార్ధంలో దాదాపు 40 నిమిషాలపాటు పడవ ప్రయాణానికి సంబంధించిన సన్నివేశాలు ఉన్నాయి. శరణార్థులు శ్రీలంక విడిచి భారతదేశంలో ఎలా అడుగు పెట్టారు? అనే విషయాన్ని చెప్పాలనుకున్న దర్శకుడు ఏకంగా 40 నిమిషాల సమయం తీసుకున్నాడు. ఆ సన్నివేశాలన్నీ ఒకింత సహనాన్ని పరీక్షిస్తాయి. రెండు, మూడు నిమిషాల్లో చెప్పాల్సిన సన్నివేశాలను సుదీర్ఘంగా మలచడంతో అక్కడే సినిమా కాస్త పట్టు తప్పినట్లు అనిపిస్తుంది. పతాక సన్నివేశాల్లో మనోజ్ చెప్పిన సంభాషణలు ఆలోచింపజేస్తాయి. పడవ ప్రయాణం ఎపిసోడ్ స్థానంలో మరో బలమైన ఎమోషన్‌ని చెప్పగలిగి ఉంటే బాగుండేది. సన్నివేశాలన్నీ సహజంగా కళ్లకు కట్టినట్టు చూపించాడు దర్శకుడు. కాకపోతే హింస, రక్తపాతం ఎక్కువగా కనిపిస్తాయి. ఒకట్రెండు సంభాషణలను మ్యూట్ చేశారు కూడా.

ఎవరెలా చేశారంటే: మనోజ్ రెండు పాత్రల్లో కనిపిస్తారు. అయితే పీటర్ పాత్రకే మార్కులెక్కువ పడతాయి. సంభాషణలను పలికిన విధానం ఆకట్టుకుంటుంది. మనోజ్ తర్వాత దర్శకుడు అజయ్ ఆండ్రూస్ ఓ కీలకమైన పాత్రలో కనిపిస్తాడు. అతని స్థానంలో తెలిసిన, పరిచయం ఉన్న నటుడిని ఎంచుకుంటే బాగుండేది అనిపిస్తుంది. కథానాయిక అనీషా ఆంబ్రోస్ జర్నలిస్టు పాత్రలో కనిపిస్తుంది. ఆమె పాత్రకు అంతగా ప్రాధాన్యం లేదు. మిగిలిన పాత్రల పరిధి చాలా చిన్నది. పోసాని ఉన్నా, ఆ పాత్రను బలంగా వాడుకోలేకపోయారు. దర్శకుడు చెప్పాలనుకున్న విషయం మంచిదే. కానీ, ఉన్నది ఉన్నట్టుగా చెప్పడానికి ప్రయత్నించడంతో కాస్త ఇబ్బంది ఏర్పడింది. సంభాషణలు అక్కడక్కడా మెరిశాయి. నేపథ్యంలో వినిపించే పాట హృదయానికి హత్తుకుంటుంది.

## ఆ పరిస్థితి వస్తే చెప్పుతో కొడతాం



కొందరు సినిమా వాళ్ల గురించి చాలా నీచంగా మాట్లాడారు.... అని తమ్మారెడ్డి అన్నారు. గతంలో కమల్ హాసన్ గురించి ఆయన పెళ్లాలను మార్చాడని రకరకాలుగా మాట్లాడారు. ఈ దేశంలో విడాకులు మామూలు అయిపోయాయి. వివాహాలు చేసుకుంటున్నారు, కొత్త మొగుళ్లు వస్తున్నారు, కొత్త పెళ్లాలు వస్తున్నారు. ప్రపంచం అంతా ఇది మామూలు అయిపోయింది.... అని తమ్మారెడ్డి అన్నారు. ఈ రోజు ఉన్న బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు

బిజేపీ ఎంపీ చింతామణి మాలవీయ సినిమా ఇండస్ట్రీకి చెందిన వారి భార్యల గురించి చేసిన కామెంట్ మీద ప్రముఖ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ఫైర్ అయ్యారు. "సినిమాలు తీసే వారి కుటుంబాల్లో మహిళలు ప్రతి రోజూ భర్తలను మార్చేస్తుంటారు. దుష్టమనస్తత్వాలతో తనను చికాకు పెట్టే దర్శకులను చెప్పుతో కొడతాను" అంటూ... చింతామణి చేసిన కామెంట్లపై తమ్మారెడ్డి తీవ్రంగా ఫైర్ అయ్యారు. వ్యక్తి మీద కోపం వస్తే కోపం వచ్చిన వ్యక్తిని తిట్టొచ్చు కానీ, సినిమా వాళ్ల కుటుంబాల్లో ఉన్న మహిళలందరినీ, అందులోనూ ఎంపీ అయి ఉండి ఇలా... స్త్రీని కించ పరుస్తూ మాట్లాడటం చాలా బాధగా ఉంది. ఇంతకు ముందు కూడా

రెండో వివాహం, మూడో వివాహం చేసుకోలేదా? వాళ్లు కాదా? వాళ్ల పేర్లు చెబితే బాగోదు. వాళ్లను కించపరచడం నాకు ఇష్టం లేదు. వాళ్లకు లేని సంస్కారం నాకు ఉంది. అందుకనే ఎవరి పేర్లు చెప్పదలుచుకోలేదు.... అంటూ తమ్మారెడ్డి ఫైర్ అయ్యారు.

ఏదైనాగానీ జనరలైజ్ చేసి సినిమా వాళ్ల పెళ్లాలు ఎవరితోనో వెళ్లి పోతారు అనడం క్షమించరాని నేరం. దీన్ని మనం ఖండించకుండా ఊరుకోవడం చాలా కష్టం. ఆయన ఏదో కోపం వస్తే చెప్పు తీసుకుని కొడతాం అన్నారు. నిజంగా ఆ పరిస్థితి వస్తే మేము కూడా కొట్టాల్సిన పరిస్థితి వస్తుంది.... అని తమ్మారెడ్డి అన్నారు.

## భద్రాద్రి రాముని సన్నిధిలో ఎన్టీఆర్



సినీనటుడు ఎన్టీఆర్ సతీసమేతంగా శుక్రవారం భద్రాద్రి సీతారాముల్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ కుటుంబసభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆహ్వానం పలికింది. అనంతరం తారక్ కుటుంబం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించింది. తర్వాత స్వామి వారి తీర్థప్రసాదాలను ఆలయసిబ్బంది వారికి అందజేశారు. ఈ సందర్భంగా క్షేత్ర విశిష్టతను ఎన్టీఆర్ అడిగి తెలుసుకున్నారు. రామాయణంలోని పాత్రలను ఇతివృత్తంగా తీసుకుని ఎన్టీఆర్ నటించిన జై లవకుశ దసరా కానుకగా విడుదలై ఘనవిజయం సాధించింది. బాలనటుడిగా ఎన్టీఆర్ రామాయణం చిత్రంలో నటించారు. ఎన్టీఆర్‌తో పాటు దర్శకుడు కొరటాల శివ కూడా సతీసమేతంగా స్వామి వారి సేవలో పాల్గొన్నారు. వీరితో పాటు పలువురు నిర్మాతలు స్వామి వారిని దర్శించుకున్నారు.

## రాజేంద్రప్రసాద్ వంట.. అద్భుతః..!



ప్రముఖ నటుడు రాజేంద్రప్రసాద్‌లో మంచి హాస్యనటుడే కాదు గొప్ప వంటవాడు కూడా ఉన్నారని అంటున్నారు నిర్మాత అనిల్ సుంకర. రాజ్‌తరుణ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం రాజుగాడు. ఈ చిత్రానికి అనిల్ సుంకర నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

ఇందులో రాజేంద్రప్రసాద్ కీలక పాత్రలో నటిస్తున్నారు.

అయితే సెట్స్‌లో రాజేంద్రప్రసాద్ సరదాగా వంటచేశారట.

ఈ విషయాన్ని అనిల్ ట్విటర్ ద్వారా వెల్లడిస్తూ ఫొటోలు పోస్ట్ చేశారు. రాజేంద్ర ప్రసాద్ సెట్‌లో ఉంటే నవ్వులకే కాదు భోజనానికి కూడా లోటు ఉండదు. రాజ్‌తరుణ్ ఆ ఫుడ్‌ను ఎలా దొంగిలించాలా అని ఆలోచిస్తున్నాడు అని సరదాగా ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌కు రాజ్‌తరుణ్ సమాధానమిస్తూ.. రాజేంద్రప్రసాద్‌తో కలిసి పనిచేయడం ఎప్పుడూ సరదాగానే ఉంటుంది. ఆ ఫుడ్‌ను దొంగిలిద్దామనుకున్నాను కానీ, ఇంతలో వారే వండిపెట్టేశారు. చాలా రుచికరంగా ఉంది అని పేర్కొన్నారు.

## పెళ్లిపీటలెక్కనున్న నమిత!



ప్రముఖ నటి నమిత త్వరలో పెళ్లి పీటలెక్కబోతున్నారు. తమిళ నటుడు వీరను ఆమె వివాహం చేసుకోనున్నారు. గత కొంతకాలంగా వీరిద్దరూ ప్రేమించుకుంటున్నారు. ఇరు కుటుంబాలు వీరి ప్రేమకు అంగీకారం తెలిపాయి. ఈ నేపథ్యంలో నవంబర్ 24న వీరిద్దరి వివాహం తిరుపతిలో ఘనంగా జరగబోతున్నట్లు చిత్రవర్గాలు వెల్లడించాయి.

తెలుగులో 2002లో సొంతం చిత్రంతో తెరంగేట్రం చేశారు నమిత. ఆ తర్వాత ఒక రాజు ఒక రాణి, జెమిని, జగన్మోహిని, బిల్లా, సింహా తదితర తెలుగు చిత్రాల్లో నటించారు. పలు తమిళ, హిందీ చిత్రాల్లోనూ నమిత నటించి మెప్పించారు. గతేడాది ప్రముఖ నటుడు మోహన్‌లాల్ నటించిన మన్యం పులి తళుక్కున మెరిశారు. ఇటీవల ప్రముఖ నటుడు కమల్ హాసన్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన బిగ్‌బాస్ షోలోనూ పాల్గొన్నారు. ప్రస్తుతం నమిత ఓ తమిళ చిత్రంలో నటిస్తున్నారు. భరత్ ఇందులో కథానాయకుడు. వాదిఉదయన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.

## డిటెక్టివ్ రివ్యూ



'పందెంకోడి'లాంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకుల్లో గుర్తింపు దక్కించుకొన్నాడు విశాల్. అప్పట్నుంచి అతని సినిమాలు తెలుగులోనూ విడుదలవుతున్నాయి. కొన్ని సినిమాలు విజయం సాధించాయి కూడా. మాస్, కమర్షియల్ కథలతో పాటు, వైవిధ్యభరిత స్క్రిప్టుల్ని ఎంచుకొంటూ - తన విలక్షణత చూపించుకొంటూ వస్తున్నాడు. 'డిటెక్టివ్' కూడా అలాంటి కథే! మిస్కిన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం తమిళనాట 'తుప్పరివాలన్'గా మంచి విజయాన్ని అందుకొంది. ఇప్పుడు తెలుగులోనూ విడుదలైంది. మరి... ఈ 'డిటెక్టివ్' కథేంటి? అతను పరిశోధించిన విషయమేంటి??

కథేంటంటే...?: అద్వైత భూషణ్ (విశాల్) ఓ ప్రైవేట్ డిటెక్టివ్. మను (ప్రసన్న) తన స్నేహితుడు కమ్ అసిస్టెంట్. పోలీసులకు సైతం లొంగని కొన్ని కేసుల్ని అద్వైత పరిష్కరిస్తుంటాడు. ఓసారి 'నా కుక్కపిల్లని ఎవరో చంపేశారు అంకుల్... వాళ్లెవరో కనిపెట్టండి' అంటూ ఓ బాబు అద్వైత దగ్గరకు వస్తాడు. అతని అమాయకత్వం, కుక్కపిల్లపై తనకున్న ప్రేమ చూసి - ఈ కేసు ఒప్పుకొంటాడు. కుక్కపిల్లని ఎవరు చంపారు? అనే విషయాన్ని కనుక్కొంటూ వెళ్తుంటే... అద్వైతకు కొత్త కొత్త విషయాలు తెలుస్తుంటాయి. ప్రమాదాలుగా భ్రమింపచేసిన కొన్ని హత్యలకు ఓ ముఠా కారణమని గ్రహిస్తాడు. ఆ హత్యలెవరు చేశారు? వాళ్లని అద్వైత ఎలా పట్టుకొన్నాడు? అనేదే కథ.



తెరపై ఎలా సాగిందంటే...?: ఇలాంటి కథలు తెలుగు ప్రేక్షకులకు బొత్తిగా కొత్త. ఓ నేర పరిశోధన నేపథ్యంలో సాగే కథ ఇది. ఓ డిటెక్టివ్ నవల చదువుతున్నంత థ్రిల్లింగ్‌గా ఉంటుంది. తరవాత ఏం జరగబోతోంది? అనే ఉత్కంఠను కలిగించడంలో దర్శకుడు సఫలం అయ్యాడు. ఓ కుక్కపిల్ల కేసు, దాని చుట్టూ అల్లుకొన్న హత్యలు.. ఒక్కో ఎపిసోడ్ గడుస్తున్న కొద్దీ... కొత్త కొత్త విషయాలు కనుక్కోవడం, కథానాయకుడికి సవాల్‌గా మారడం ఇవన్నీ ఆకట్టుకొనే అంశాలే. దాన్ని దర్శకుడు నడిపించిన విధానం కూడా నచ్చుతుంది. టైటిల్స్ పడిన కాసేపటికే ఇదోదే కొత్త సినిమాలానే ఉందే అనే నిర?యానికి వస్తాడు ప్రేక్షకుడు. దానికి తగ్గట్టు ప్రతీ సన్నివేశాన్ని పకడ్బందీ స్క్రీన్ ప్లేతో నడిపి దర్శకుడు మరింత ఉత్కంఠ రేకెత్తిస్తాడు. సైన్స్, ఇంజినీరింగ్ లాంటి సబ్జెక్టులు తెలిసినవాళ్లకు ఈ సినిమా బాగా నచ్చుతుంది. ఈ విషయాలపై తగిన అవగాహన లేనివాళ్లకు మాత్రం గందరగోళంగా ఉంటుంది. హత్యలు ఎవరు చేశారు, ఎందుకోసం అనేది ఓ పాత్రతో చెప్పించారు. ఆ డైలాగుల్లో ఏది మిస్ అయినా మరింత గందరగోళంగా ఉంటుంది. కథానాయిక (అను ఇమ్మాన్యుయేల్)ది చాలా చిన్న పాత్ర. ఈ మాత్రం దానికి హీరోయిన్ ఎందుకు అనిపిస్తుంది. కానీ... ఆ పాత్రని ముగించేటప్పుడు హీరోకి కీలకమైన క్లూ దొరికేలా చేశాడు దర్శకుడు. ఇలాంటి ఎపిసోడ్లలో మిస్కిన్ పనితనం అర్థం అవుతుంది. థ్రిల్లర్ జోనర్లను, డిటెక్టివ్ నవలలను ఇష్టపడేవారికి ఈ సినిమా తప్పకుండా ఓ కొత్త అనుభూతి ఇస్తుంది.

ఎవరెలా చేశారంటే...?: విశాల్ కి ఇది కొత్త పాత్ర. చాలా బాగా చేశాడు. తన నటన కూడా నచ్చుతుంది. అను ఇమ్మాన్యుయేల్‌ది చిన్న పాత్రే. అమాయకంగా కనిపించింది. అద్వైత స్నేహితుడిగా ప్రసన్న పాత్ర గుర్తుండిపోతుంది. ఆండ్రియా ఓ మినీ విలన్‌గా నటించింది. మిగిలిన వారంతా తమిళ నటులే.

వారి వారి పాత్రల్లో ఇమిడిపోయారు.

టెక్నికల్ టీమ్ సపోర్ట్ ఈ సినిమాకి ప్లస్ అయ్యింది. పాటల్లేవు. కానీ నేపథ్య సంగీతం బాగా కుదిరింది. డిటెక్టివ్ సినిమా చూస్తున్నామన్న మూడ్ ని నేపథ్య సంగీతం బాగా క్రియేట్ చేసింది. కథ, స్క్రీన్‌ప్లే విభాగాల్లో మిస్కిన్ ప్రతిభ కనిపిస్తుంది. డబ్బింగ్ సినిమా అయినా ఆ భావన రాదు. తెలుగు సినిమాలానే అనిపిస్తుంది.

# శ్రీలంక సిరీస్‌కు కోహ్లీసేన

ముంబయి: శ్రీలంకతో టెస్టు సిరీస్‌కు బీసీసీఐ 15 మంది సభ్యులతో భారత జట్టును ప్రకటించింది.

తొలి రెండు టెస్టులకు జట్టును ప్రకటించిన సెలక్టర్లు యువ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యకు విశ్రాంతి కల్పించారు. టీమ్ మేనేజ్‌మెంట్‌ను సంప్రదించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.

శ్రీలంక సిరీస్ తర్వాత టీమిండియా దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్‌లో సుదీర్ఘంగా పర్యటించనుంది. ఈ నేపథ్యంలో పాండ్యపై పని ఒత్తిడి లేకుండా చూసేందుకు, గాయాల బారిన పడకుండా ఉండేందుకు విశ్రాంతినిచ్చారు. ఈ సమయంలో బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో పాండ్య తన నైపుణ్యాలను మరింత మెరుగు పెట్టుకుంటాడు.

సీనియర్ స్పిన్నర్లు రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్ తిరిగి జట్టులోకి వచ్చారు. ఈనెల 16న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్‌లో తొలి టెస్టు ఆరంభమవుతుంది.

**భారత జట్టు**

విరాట్ కోహ్లీ (సారథి), కేఎల్ రాహుల్, మురళీ విజయ్, శిఖర్ ధావన్, ఛెతేశ్వర్ పుజారా, అజింక్య రహానె (ఉప సారథి), రోహిత్ శర్మ, వృద్ధిమాన్ సాహా (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్, మహ్మద్ షమి, ఉమేశ్ యాదవ్, భువనేశ్వర్ కుమార్, ఇషాంత్ శర్మ.

## కిదాంబి శ్రీకాంత్‌కు సన్మానం

గుంటూరు: బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్‌ను శుక్రవారం గుంటూరు జిల్లా కలెక్టర్ కోనా శశిధర్ ఆయన ఛాంబర్‌లో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. శ్రీకాంత్ క్రీడా స్ఫూర్తిని జిల్లాలోని క్రీడాకారులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

డెన్మార్క్, ఫ్రెంచ్ ఓపెన్ టోర్నమెంట్‌లో విజయం సాధించి జిల్లాకు, రాష్ట్రనికి, దేశానికి గొప్ప పేరు తెచ్చారని పేర్కొన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

అనంతరం కిదాంబి శ్రీకాంత్ మాట్లాడుతూ... భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో జేసీ-2 ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడు రాయపాటి రంగారావు, డీఎస్‌డీవో మహేష్‌బాబు పాల్గొన్నారు.

## పంచముఖి ఆంజనేయస్వామి సప్తమ వార్షికోత్సవం



కశింకోట: కశింకోట, కస్పావీధిలో వెలసిన పంచముఖ అభయాంజనేయస్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి (నాగబంధం) వార్ల 7వ వార్షిక మహెూత్సవము నిర్వహించబడునని ఆలయ ఆలయ శాశ్వత ధర్మకర్త జి. కృష్ణమూర్తి ఒక ప్రకటన తెలిపారు. వార్షికోత్సవ వివరాలు వెల్లడిస్తూ నేడు ఉదయం 6 గంటలకు స్వామి వారి వేద పారాయణ, విఘ్నేశ్వ పూజ, పంచగవ్యప్రాశన, పూర్ణాహుతి, మహదాశీర్వచనం, పంచామృతాభిషేకం, సింధూర పూజ, నాగవల్లీ దళాలతో అర్చన, విశేష అలంకరణ, మంత్రపుష్పం, నీరాజనం సమర్పించడం జరుగుతుందని ఆలయ పూజారి వి. ప్రసాద్ తెలిపారు. అనంతరం అన్నసమారాధన జరుగుతుందన్నారు. సాయంత్రం ఆలయం వద్ద భజన, సేవలు, తప్పెటగుళ్లు తదితర భక్తి కార్యక్రమములు నిర్వహించబడతాయన్నారు. కావున భక్తజనులు యావన్మంది పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదములు స్వీకరించి తరించాలని ఆలయ కమిటీ తెలిపింది.

### కాలుష్యంలో ఢిల్లీని మించిన

# యూపీ నగరాలు

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీ నగరం కాలుష్యం కోరల్లో చిక్కుకుందని అందరూ ఆందోళన చెందుతున్నారు. అయేత ఉత్తరాదిలో మరికొన్ని పెద్ద నగరాల పరిస్థితి కూడా ఇదేవిధంగా ఉంది. రాజధాని నగరాన్ని కాపాడే ప్రయత్నంలో దానికి పొరుగున ఉన్న ఈ బాధిత నగరాలను పట్టించుకోవడం లేదు. ఉత్తర ప్రదేశ్‌లోని మొరాదాబాద్‌లో మంగళవారం గాలి నాణ్యత సూచిక (ఏక్యూఐ) 500గా నమోదైంది. కాలుష్యాన్ని కొలిచే ఈ స్కేలులో గరిష్ఠంగా 500 ఉంటుంది. వాతావరణంలో గాలి నాణ్యత అత్యంత దయనీయం నుంచి తీవ్రం స్థాయికి పెరిగింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఏక్యూఐ డేటా ప్రకారం లక్నో, ఆగ్రా, కాన్పూర్, ముజఫర్‌పూర్ వంటి ఉత్తర గంగానది పరీవాహక ప్రాంతాల్లో గాలి నాణ్యత అత్యధికంగా చెడిపోయింది.

ఈ నెల 7న నాసాకు చెందిన ఆక్వా ఉపగ్రహం తీసిన చిత్రాల్లో ఉత్తర భారతదేశం వాయు కాలుష్యంతో నిండినట్లు కనిపించింది. పొగ మేఘాలు కమ్ముకున్నట్లు వెల్లడైంది. వాతావరణంలో దుమ్ము, ధూళి, మంచు, అడవులు మండటం వల్ల వచ్చే పొగ, గీజర్ స్టీమ్ వంటివి పెరిగినట్లు కనిపించింది. ఘజియాబాద్, నోయిడాలలో సోమవారం ఏక్యూఐ ఢిల్లీ (354) కన్నా ఎక్కువగా నమోదైంది.

# ఓర్వలేకే ధోనీపై విమర్శలు



దిల్లీ: భారత క్రికెట్ జట్టు మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ టీ20ల నుంచి తప్పుకుని యువ ఆటగాళ్లకు అవకాశం కల్పించాలని పలువురు విమర్శలు గుప్పిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ విషయంలో కోహ్లీతో పాటు పలువురు మాజీ క్రికెటర్లు ధోనీకే మద్దతిచ్చారు. తాజాగా భారత క్రికెట్ జట్టు కోచ్ రవిశాస్త్రి కూడా ధోనీకే మద్దతు ప్రకటించాడు.

కొందరు అసూయపరులు ఓర్వలేక కావాలనే ధోనీపై విమర్శలు చేస్తున్నారు. అంతేకాదు ధోనీ క్రికెట్ కెరీర్‌కు తెరపడాలని కోరుకుంటున్నారు. కానీ, ధోనీలాంటి గొప్ప ఆటగాడికి ఎప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో బాగా తెలుసు. ఎవరెన్ని విమర్శలు గుప్పించినా జట్టులో ధోనీ స్థానం ఏమిటో అందరికీ తెలుసు. అతను గొప్ప నాయకుడే కాదు ఎప్పటికీ జట్టు మనిషే. ప్రస్తుతం నేను ఏ కార్యక్రమానికి హాజరైనా ధోనీ గురించే ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ధోనీపై వస్తున్న విమర్శలకు స్పందన అడుగుతున్నారు. వీటన్నింటికీ ఒకటే సమాధానం. ధోనీ సూపర్‌స్టార్. మన దేశానికి చెందిన గొప్ప క్రికెటర్లలో అతనొకడు. అందుకే అతని గురించి ఎక్కువ మాట్లాడతారు. సాధారణంగా ఎవరైనా కెరీర్‌లో ఉన్నత స్థాయిలో ఉంటే టీవీల్లో వారే టాపిక్ అయిపోతారు. ఇలాంటివి మనం రోజూ చూస్తూనే ఉన్నాం కదా. టెస్టు క్రికెట్ నుంచి రిటైరైన ధోనీ వన్డేల్లో 60కి పైగా సగటుతో రాణిస్తున్నాడు. శ్రీలంక, ఆస్ట్రేలియా జట్లపై విజయాల్లో అతను కీలకపాత్ర పోషించాడు అని రవిశాస్త్రి వివరించారు.

### విశాఖలో 2వ సముద్ర పరిరక్షణ సమావేశం ప్రారంభం



విశాఖపట్నం ఇండియన్ మారీటైమ్ ఫౌండేషన్ చెన్నై మరియు అమెరికా సంయుక్త రాష్ట్రాల ఇంటర్నేషనల్ ఓషన్ కన్జర్వెన్స్‌లతో కలిసి విశాఖపట్నం తగరపువలసలోని ఓక్రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్ నిర్వహిస్తున్న మూడు రోజుల 2వ సముద్ర పరిరక్షణ సమావేశనును విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ చైర్మన్ ఎం.టి. కృష్ణబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీచ్ పరిరక్షణకై విశాఖ పోర్ట్ ట్రస్ట్ పాటుపడుతుందని, బీచ్‌ను పరిరక్షించేందుకు ఇసుకను డంప్ చేస్తున్నట్లు తెలిపారు. తీరంలో కొట్టుకుని వచ్చే ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను ఎప్పటికప్పుడు నిర్మూలించి సముద్రాన్ని పరిరక్షించుతున్నామని అన్నారు. కార్యక్రమంలో కెప్టెన్ కృష్ణమూర్తి, వైస్ ప్రెసిడెంట్, సన్మార్ షిప్పింగ్ లిమిటెడ్ ఓక్రిడ్జ్ ప్రిన్సిపాల్ బిజూ బేబీ, ఆంధ్ర విశ్వవిద్యాలయ అధ్యాపకురాలు ప్రొఫెసర్ డాక్టర్ భరత లక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి నుండి చెత్త సేకరణలో రేగ్ పిక్కర్స్ సేవలు

**జివిఎంసి కమిషనర్ హరినారాయణన్**



విశాఖపట్నం: ఇంటింటి నుండి చెత్త సేకరణలో రేగ్ పిక్కర్స్ సేవలను ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ కోరారు. శుక్రవారం గాజువాక జోన్-5 60వ వార్డులో రేగ్ పిక్కర్స్ సేవలను కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి-పొడి చెత్తను ప్రతీ గృహంలో రెండు వేర్వేరు బుట్టలలో నిల్వచేసి రేగ్ పిక్కర్స్‌కు అందజేయాలన్నారు. అదే విధంగా రేగ్ పిక్కర్స్ కూడా ప్రతీ ఇంటి నుండీ చెత్తను సేకరించాలని సూచించారు. పారిశుధ్య కార్మికుల తరహాలోనే చెత్తను సేకరించి సహకరించాలని కోరారు. ప్రజలు, కాలనీవాసులు వారికి తడి-పొడి చత్తెను అందజేసి సహకరించాలని కోరారు. సెగ్రిగేషన్ ఎట్ సోర్స్ చెత్తను వారి ఇంటి వద్దే వి బ , ´ జి ం చి అందజేయడం ద్వారా స్వచ్ఛ విశాఖ సాధన లక్ష్యం కావాలని పేర్కొన్నారు. 60వ వార్డులో పర్యటించి కాలువలలో పూడికలు, రహదారి పరిశుభ్రత, ఖాళీ స్థలాల యజమానుల గుర్తింపు చేయాలని ఆదేశించారు. ఎస్.గోవిందరావు స్థలంలో ప్రవహిస్తున్న మురుగు కాల్వ, పైడన్న గార్డెన్స్ వద్ద చెత్త, మురుగు కాల్వల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఈఈ నాగేశ్వరరావు, ఏసీపీ పద్మజలను ఆదేశించారు. కాలనీలో వీధి దీపాలు లేవని, ఉన్నవి వెలగడంలేదని తెలియజేయగా 1600 ఎల్ఈడీ దీపాలను గాజువాకకు కేటాయించామని, వాటిని సత్వరం ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్ సోమన్నారాయణకు సూచించారు.

కమిషనర్ వెంట సీఎంహెచ్ఓ డాక్టర్ హేమంత్, యుసిడి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ రాంబాబు, జోనల్ కమిషనర్ సోమన్నారాయణ, ఇఇ నాగేశ్వరరావు, శానిటరీ సూపర్‌వైజర్ ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వై.తాతారావు, ఏసీపీ పద్మజ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# భారత మాజీ క్రికెటర్ మృతి



చెన్నై :భారత మాజీ క్రికెటర్ ఏజీ మిల్కా సింగ్(75) కన్నుమూశారు.

శుక్ర వారం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో గుండె పోటుకు గురైన మిల్కాసింగ్ తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.1960 కాలంలో భారత్ తరపున ఆయన నాలుగు టెస్టు మ్యాచ్ లు ఆడారు. మిల్కాసింగ్ కు అన్నయ్య అయిన క్రిపాల్ సింగ్ దేశం తరపున క్రిపాల్ సింగ్ 14 టెస్టు మ్యాచ్ లు ఆడారు. వీరిద్దరూ 1961-62 మధ్య కాలంలో భారత జట్టుకు ప్రాతినిథ్యం వహించారు.

ఎడమ చేతి వాటం బ్యాట్స్ మన్ అయిన మిల్కా సింగ్ ఒక మంచి ఫీల్డర్ కూడా. తన 17వ ఏట రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేసిన మిల్కాసింగ్.. 18వ ఏట తొలి టెస్టు ఆడారు. మిల్కాసింగ్ తన ఫస్ట్ క్లాస్ క్రికెట్ లో ఎనిమిది సెంచరీలతో నాలుగు వేలకు పైగా పరుగులు సాధించారు. అప్పటి మద్రాసు(నేటి తమిళనాడు) రాష్ట్రం తరపున రంజీ మ్యాచ్ లు ఆడారు.




# దాంతో క్రికెట్ సర్వనాశనం!

## శరద్ పవార్



ముంబయి : జస్టిస్ లోధా కమిటీ నివేదిక క్రికెట్‌ను సర్వ నాశనం చేసిందని ఎన్‌సీపీ అధినేత, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు శరద్ పవార్ విమర్శలు గుప్పించారు. బీసీసీఐ పాలనా విధానంలో చేపట్టాల్సిన సంస్కరణల నివేదికను సుప్రీం కోర్టు ఆమోదించిన సంగతి తెలిసిందే.

ఆ నివేదిక (లోధా కమిటీ ఇచ్చింది) క్రికెట్‌ను సర్వనాశనం చేసింది అని విలేకరులు లోధా సిఫార్సులపై అడిగిన ప్రశ్నలకు పవార్ స్పందించారు. బీసీసీఐ అధ్యక్షుడిగా, ఐసీసీ అధినేతగా పనిచేసిన ఆయన ఎప్పట్నుంచో సంస్కరణలను వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. 2015 జనవరిలో సుప్రీం కోర్టు జస్టిస్ లోధా కమిటీని నియమించింది. ఐపీఎల్ స్పాట్ ఫిక్సింగ్‌పై జస్టిస్ ముకుల్ ముద్గల్ కమిటీ ఇచ్చిన నివేదికలో బీసీసీఐలో సంస్కరణలు అవసరమని చెప్పడంతో సుప్రీం ఈ పనిచేసింది. ఆ తర్వాత లోధా నివేదికను ఆమోదించింది. ఐతే ఒక రాష్ట్రం ఒక ఓటు, ఒకరికి ఒక పదవి, 70 ఏళ్ల వయో పరిమితి, పదవుల మధ్య విరామం వంటి అంశాలను చాలా మంది వ్యతిరేకిస్తున్నారు.

# క్రికెట్ తర్వాత బ్యాడ్మింటన్ ఇష్టం: కోహ్లీ



దిల్లీ: భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీకి క్రికెట్ తర్వాత ఏ క్రీడ అంటే ఇష్టమని అడిగితే.. ఎక్కువమంది ఫుట్‌బాల్ అని ఠక్కున చెప్పేస్తారు. ఎందు కంటే కోహ్లీ క్రికెట్ తర్వాత ఫుట్‌బాల్ ఆడటమే మనం ఎక్కువ చూశాం కాబట్టి. ప్రాక్టీస్ సెషన్స్‌లో సహచర ఆటగాళ్లతో ఎప్పుడూ ఫుట్‌బాల్ ఆడుతూ ఉంటాడు. అంతేకాదు మొన్నీ మధ్య బాలీవుడ్ తారలతో ఛారిటీ మ్యాచ్ కూడా ఆడాడు కోహ్లీ. కానీ, కోహ్లీకి క్రికెట్ తర్వాత ఇష్టమైన క్రీడ ఫుట్‌బాల్ కాదంట. ఈ విషయాన్ని అతనే స్వయంగా వెల్లడించాడు.

ప్యూమాతో కలిసి కోహ్లీ తన సొంత దస్తుల బ్రాండ్ వన్8ను గురువారం విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా కోహ్లీని క్రికెట్ తర్వాత ఏ క్రీడ ఆడటమంటే ఎక్కువ ఇష్టమని అడగగా.. బ్యాడ్మింటన్. నా స్నేహితుడు ఒకరు స్టేట్ లెవల్ బ్యాడ్మింటన్ ఆటగాడు. దీంతో నేను అతడితో కలిసి వెళ్లి బ్యాడ్మింటన్ ఆటను చాలా నేర్చుకున్నాను అని కోహ్లీ తెలిపాడు. ప్రస్తుతం కోహ్లీ శ్రీలంకతో మూడు టెస్టుల సిరీస్‌కు సన్నద్ధమవు తున్నాడు. ఈ నెల 16న భారత్-శ్రీలంక మధ్య తొలి టెస్టు ప్రారంభంకానుంది.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com